# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

శనివారం
హైదరాబాద్
15.03.2025

సంపుటి : 15 సంచిక: 186
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV





## ఆరంభ మ్యాచ్‌లకు బుమ్రా దూరం!

ఐపీఎల్-18వ సీజన్ ప్రారంభ మ్యాచ్‌లలో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్‌కు బౌలింగ్ కష్టాలు తప్పేలా లేవు. ఆ జట్టు స్టార్ పేసర్ బుమ్రా ముంబై ఆరంభ మ్యాచ్‌లకు దూరమయ్యే అవకాశాలున్నాయి.ఈ ఏడాది జనవరిలో ఆస్ట్రేలియాతో ముగిసిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో వెన్ను గాయమై ఇటీవలే కోలుకుంటున్న బుమ్రా.. మరికొద్దిరోజుల పాటు బౌలింగ్ వేయకపోవడమే మంచిదని బీసీసీఐ, ఎన్‌సీఏ అధికారులు సూచించినట్టు తెలుస్తోంది.

## గ్రూప్3 రిజల్ట్ వచ్చేశాయ్


- జనరల్ ర్యాంకింగ్స్‌లో ఫలితాలు విడుదల చేసిన టీజీపీఎస్సీ
- పురుషుల్లో టాప్ ర్యాంకర్‌కు 339.24 మార్కులు
- మహిళా టాప్ ర్యాంకర్‌కు 325.15 మార్కులు
- మొదటి 36 ర్యాంకుల్లో ఒకే ఒక మహిళా అభ్యర్థి ఉన్నట్లు వెల్లడి



**చట్టం , హైదరాబాద్:** తెలంగాణ గ్రూప్3 ఫలితాలను శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. ఈ సందర్భంగా జనరల్ ర్యాంకింగ్స్‌ను సైతం విడుదల చేసింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలో ఫలితాలను చైర్మన్ బుర్రా వెంకటేశం శుక్రవారం విడుదల చేశారు. గ్రూప్3లో పురుషుల్లో టాప్ ర్యాంకర్‌కు 339.24 మార్కులు వచ్చాయని టీజీపీఎస్సీ పేర్కొంది. గ్రూప్3 మహిళా టాప్ ర్యాంకర్‌కు 325.15 మార్కులు వచ్చినట్లు తెలిపింది. మొదటి 36 ర్యాంకుల్లో ఒకే ఒక మహిళా అభ్యర్థి ఉన్నట్లు చెప్పింది. మొదటి 36 ర్యాంకుల్లో ఒకే ఒక మహిళా.. మొదటి 50 ర్యాంకుల్లో నలుగురు మాత్రమే మహిళా అభ్యర్థులు ఉన్నారు. గ్రూప్3 అభ్యర్థుల లాగిన్ ఐడీలతో లాగిన్నై.. ఓఎంఆర్‌షీట్లు షీట్లు చూసుకోవచ్చని చెప్పింది. 2,49,557 మంది అభ్యర్థుల జనరల్ ర్యాంక్స్‌ని రిలీజ్ చేసింది. రాష్ట్రంలో మొత్తం 1,365 గ్రూప్3 సర్వీసుల పోస్టుల భర్తీకి గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్ 3 పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. పరీక్షలకు 5,36,400 మంది దరఖాస్తు చేయగా, 2,69,483 (50.24శాతం) మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షకు హాజరవగా.. దాదాపు 49.76శాతం అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్ 1, గ్రూప్ 2 ఫలితాలను టీజీపీఎస్సీ తాజాగా గ్రూప్3 ఫలితాలను విడుదల చేసింది. అలాగే, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షల తుది ఫలితాలను మార్చి 17న, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగ పరీక్షల తుది ఫలితాలను మార్చి 19న ప్రకటించనున్నారు.

## మండిపోతున్న ఎండలు

- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాలకు ఎల్లో అలెర్ట్
- సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు
- రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి




**చట్టం , ఆదిలాబాద్:** రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్‌లో అత్యధికంగా 40.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో ఉదయం పొగమంచే ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరుగుతాయని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. నేడు 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ.. ఏడు ఏడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ 39 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

**ఉదయం నుంచే భానుడి..**

రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో పలుచోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రుతుపవనాల సీజన్ ముగియడంతో.. జనవరి చివరి వారం నుంచే ఎండలు భారీగా పెరిగాయి. భానుడి ఉదయం నుంచే ప్రతాపం చూపిస్తుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం అల్లాడిపోతున్నారు. ఎండాకాలానికి ముందే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండడంతో జనం భయాందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్, మే మాసాల్లో ఎండలు ఏ స్థాయిలో ఉంటాయోనని పేర్కొంటున్నారు. ఓ వైపు ఎండలు పెరుగుతుండడంతో అందరూ జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్పా.. ఎండల్లో బయటకు వెళ్లకూడదని సూచిస్తున్నారు. బయటకు వెళ్లినా గొడుగులు వెంట తీసుకువెళ్లాలని.. వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు.



## పాక్‌వి నిరాధార ఆరోపణలు

**చట్టం ఢిల్లీ:** దాయాది దేశం పాకిస్థాన్ మరోసారి భారత్ విషం చిమ్మే ప్రయత్నం చేసింది. ఇటీవల బలూచిస్థాన్ తిరుగుబాటుదారులు రైలును హైజాక్ చేయడంలో, వారిని రెచ్చగొట్టడంతో భారత్ పాత్ర ఉంది పాకిస్థాన్ ఆరోపించింది. అంతేకాకుండా పొరుగుదేశాల్లో అస్థిరతకు భారత్ కృషి చేస్తోందని ఇష్టానుసారం వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. ఈ క్రమంలో ఉగ్రవాదానికి కేంద్రం ఎక్కడుందో ప్రపంచం మొత్తానికి తెలుసు అంటూ విదేశాంగ శాఖ అధికారిక ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. ఇటీవల బలుచిస్తాన్‌లో ప్యాసింజర్ రైలు హైజాక్‌కు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనకు భారత్ కారణమంటూ తాజాగా పాక్ విదేశాంగ అధికార ప్రతినిధి షఫ్‌ఖత్ అలీఖాన్ వ్యాఖ్యలు చేశారు. భారత్ తమ దేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా హత్యాకాండకు పాల్పడుతోందన్నారు. భారత మీడియా బీఎల్ఏను కీర్తిస్తోంది. ఇది అధికారికంగా కాకపోయినా ఒక విధంగా ప్రసారం చేస్తోంది అంటూ ఇష్టానుసారం ఆరోపణలు గుప్పించారు. ఈ నేపథ్యంలో షఫ్‌ఖత్ అలీఖాన్ వ్యాఖ్యలపై విదేశాంగ శాఖ అధికారిక ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'పాక్ విదేశీ విధానంలో ఎలాంటి మార్పు లేదు. పాకిస్థాన్ నిరాధార ఆరోపణలు చేస్తోంది. వారు ఇతరుల వైపు వేళ్లు చూపించే బదులు తమ అంతర్గత సమస్యలపై దృష్టిసారిస్తే బాగుంటుంది. ఉగ్రవాదానికి కేంద్రం ఎక్కడుందో ప్రపంచం మొత్తానికి తెలుసు. ముందు అవ్వన్నీ చూసుకోవాలి' అంటూ హితవు పలికారు.

## హెచ్‌సీయూ భూములమ్మితే ఖబర్దార్



**చట్టం , హైదరాబాద్:** అంతర్జాతీయ స్థాయికి అనుగుణంగా ఉన్న గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబర్దార్ అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినందన హోటల్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి

- ఫామ్‌హౌస్ కేసులో పోలీసుల ఇంటరాగేషన్‌కు శ్రీనివాస్ రెడ్డి అటెండ్
- సుమారు నాలుగున్నర గంటల పాటు ప్రశ్నించిన అధికారులు
- ఇది రాజకీయ ప్రేరేపిత కేసున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ
- కోడి పందేలు, క్యాసినో నిర్వహించిన వ్యవహారంలో ఇటీవల నోటీసులు
- ఈ కేసులో ఇప్పటికే 64 మంది అదుపులోకి తీసుకున్న పోలీసులు
- రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులు సీజ్



**చట్టం , హైదరాబాద్:** ఫామ్‌హౌస్ కేసులో పోలీసుల విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఎమ్మెల్సీకి మొయినాబాద్ పోలీసులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఫామ్‌హౌస్‌లో జరిగిన కోడి పందాలపై మొదటి సారి ఇచ్చిన నోటీసులపై పోచంపల్లి సమాధానం ఇచ్చారు. అయితే రెండో సారి మాత్రం వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు పేర్కొన్నారు. దీంతో శుక్రవారం ఉదయం వ్యక్తిగతంగా మొయినాబాద్ పోలీసుల ఎదుట విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.సంక్రాంతి పండుగ తర్వాత మొయినాబాద్ ఫామ్‌హౌజ్‌లో కోడి పందాలు, క్యాసినో నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఫామ్‌హౌజ్‌పై దాడి చేశారు. కోడిపందాలు, క్యాసినో ఆడుతున్న దాదాపు 64 మంది అదుపులోకి తీసుకున్నారు. అలాగే దాదాపు రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఫిబ్రవరి 17 నోటీసులపై వివరణ.. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. కోడిపందాలు నిర్వహిస్తున్న భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు రెండు మూడు సార్లు కూడా మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో కోడిపందాలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేబట్టారు. అయితే దర్యాప్తులో భాగంగా ఫామ్‌హౌస్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిదిగా పోలీసులు గుర్తించారు. దీంతో ఆయనకు పోలీసులు మొదటి సారి నోటీసులు ఇవ్వగా.. ఫిబ్రవరి 17 నోటీసులపై వివరణ ఇచ్చారు ఎమ్మెల్సీ. న్యాయవాదితితో కలిసి వచ్చిన పోచంపల్లి ఫామ్‌హౌస్‌కు సంబంధించి లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. అయితే మొయినాబాద్ ఫామ్‌హౌస్ తననే అని 2023లో రమేష్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి లీజుకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రమేష్‌తో పాటు మరొకరికి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు చెప్పారు. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు తెలిపారు. అయితే కోడిపందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఇచ్చిన లేఖలో వెల్లడించారు.



## గంజాయి కుల్ఫీ ఐస్‌క్రీమ్

- హోలీ వేడుకల్లో గుట్టురట్టు చేసిన పోలీసులు
- 100 కుల్ఫీలు, 72 బర్ఫీ స్వీట్లు, సిల్వర్ కోటెడ్ చాక్లెట్ బాల్స్ సీజ్

**చట్టం, హైదరాబాద్:** హోలీ వేడుకల్లో గంజాయితో తయారు చేసిన కుల్ఫీ, ఐస్‌క్రీమ్‌తో పాటు గంజాయి బాల్స్ విక్రయిస్తున్న ముఠాను హైదరాబాద్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ మహానగరంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు విభిన్న రీతుల్లో హోలీ సంబరాలు చేసుకుంటారు. లోయర్ ధూల్‌పేట్‌లోని మల్చిపురాలో కుల్ఫీ, ఐస్‌క్రీమ్, బర్ఫీ స్వీటులో, సిల్వర్ కోటెడ్ బాల్స్‌లో గంజాయి వినియోగిస్తూ సంబరాలు చేశారు. పక్కా సమాచారం తెలుసుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్టీఎఫ్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి నిందితులను అరెస్ట్ చేశారు. 100 కుల్ఫీలు, 72 బర్ఫీ స్వీట్లు, సిల్వర్ కోటెడ్ బాల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కుల్ఫీ, ఐస్‌క్రీమ్ విక్రయించే సత్యనారాయణ సింగ్ అనే వ్యక్తి గంజాయితో వీటిని తయారీ చేసినట్టు గుర్తించారు. వెంటనే నిందితుడిపై కేసు నమోదు చేశారు. గంజాయి బర్ఫీ, చాక్లెట్లను స్వాధీనం చేసుకున్న సిబ్బందిని ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.వి. కమలాసన్ రెడ్డి అభినందించారు. నిత్యం కుల్ఫీ ఐస్‌క్రీమ్ అమ్మే సత్యనారాయణ సింగ్ గంజాయితో తయారు చేసిన కుల్ఫీ ఐస్‌క్రీమ్, స్వీట్ల అమ్మకాలు జరుపుతున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు.

## చీకటి మీటింగుల రహస్యమేంటి?

- ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలతో దొరికిపోయిన రేవంత్‌పై చర్యలున్నాయా?
- బీజేపీ నేతలతో ముఖ్యమంత్రి రహస్య సమావేశాలా.. సిగ్గు.. సిగ్గు
- బీజేపీ నేతలతో కుస్తీ పడుతున్నట్టు ఫోజులిచ్చి.. దొంగచాటుగా దోస్తీలా?
- చిల్లర రాజకీయం తెలంగాణ నేలపై ఇంతవరకు ఎప్పుడూ లేదు
- ఏం గూడుపుఠాణి చేయడానికి తెరచాటు సమావేశాలో దమ్ముంటే బయటపెట్టాలి
- సీఎం కుర్చీ చేజారే సూచనలు కనిపించడం వల్లే ఈ చీకటి ఒప్పందాలు
- ఏడాదిన్నరలోనే రాష్ట్రాన్ని ఆగం చేసి డర్టీ పాలిటిక్స్ చేస్తున్న రాబందు
- సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

**చట్టం , హైదరాబాద్:** బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సొంత పార్టీ నేతలపై మరోసారి తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. కొందరు బీజేపీ నేతలు తెలంగాణలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ముఖ్యమంత్రితో రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆరోపణలు చేశారు. అయితే రాజా సింగ్ ఆరోపణలకు సంబంధించి వచ్చిన ఓ వార్తా కథనంపై స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. "బీజేపీ నేతలతో కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి రహస్య సమావేశాలా.. సిగ్గు.. సిగ్గు..!" అంటూ ఎక్స్‌లో కేటీఆర్ పోస్టు చేశారు. రాజాసింగ్ వ్యాఖ్యలతో రేవంత్ రెడ్డి దొరికిపోయాడంటూ కామెంట్స్ చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అధికారిక సమావేశాలు నిర్వహించాలని... కానీ ఈ చీకటి మీటింగులు పెట్టడమేమిటని ప్రశ్నించారు. ఇలాంటి దిక్కుమాలిన చిల్లర రాజకీయం తెలంగాణ నేలపై ఇంతవరకు ఎప్పుడూ లేదని చెప్పుకొచ్చారు. ఓవైపు బయటకు బీజేపీ నేతలతో కుస్తీపడుతున్నట్టు ఫోజులు కొట్టి... దొంగచాటుగా దోస్తీ చేసే ఈ నీచ సంస్కృతికి తెరలేపడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఏం గూడుపుఠాణి చేయడానికి ఈ తెరచాటు సమావేశాలు నిర్వహిస్తున్నారో ముఖ్యమంత్రికి దమ్ముంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు.



**ఒక్క సమీక్ష నిర్వహించే..**

పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, గురుకులాల్లో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నా ఒక్క సమీక్ష నిర్వహించే సమయం లేని ముఖ్యమంత్రికి... ఈ రహస్య సమావేశాలకు మాత్రం టైమ్ దొరకడం క్షమించలేని ద్రోహం అని మండిపడ్డారు. కాంగ్రెస్ లో బీజేపీ కోవర్టులున్నారని రంకెలు వేసే రాహుల్ గాంధీకి... బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలతో దొరికిపోయిన రేవంత్ రెడ్డిపై చర్య తీసుకునే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. 'అట్టర్ ఫ్లాప్ ముఖ్యమంత్రిగా ముద్రపడి, ఇక ఏ క్షణంలోనైనా తన సీఎం కుర్చీ చేజారే సూచనలు కనిపించడం వల్లే చీఫ్ మినిస్టర్ బీజేపీతో ఈ చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నట్టు స్పష్టమవుతోంది. ఏడాదిన్నరలోనే రాష్ట్రాన్ని ఆగంచేసి, డర్టీ పాలిటిక్స్ చేస్తున్న ఈ రాబందు రాజకీయాలను తెలంగాణ సమాజం మాత్రం ఎట్టి పరిస్థితుల్లో సహించదు. రెండు ఢిల్లీపార్టీలకు కర్రుగాల్చి వాతపెడ్తది' అని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## ఎండుతున్న పంట పొలాలను పరిశీలించిన ఏవో, ఇరిగేషన్ ఏఈ



**చట్టం రెంజల్ :** నీల గ్రామంలో పసుపు వాగు కింద సాగు చేసే పంట పొలాలను శుక్రవారం వ్యవసాయ అధికారి, ఇరిగేషన్ అధికారులు సందర్శించారు. తాజా మాజీ రెంజల్ మండల ఉపాధ్యక్షులు యోగేష్ మాట్లాడుతూ. ప్రతి సంవత్సరము సాగు చేసే పంట పొలాలకు చెక్ డ్యామ్ ద్వారా నీటిని పసుపు వాగుకు అందించి సాగు చేసే పంట పొలాలను పండించుకునేవారు. ఈ సంవత్సరం చెక్ డ్యామ్ ద్వారా ఒక్క చుక్క నీరు సరఫరా అయ్యే పరిస్థితి లేక 100 ఎకరాల నుండి 500 ఎకరాల పంట పొలాలు పూర్తిగా ఎండిపోయి రైతులకు నష్టం వాటిల్లే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఎండుతున్న పంట పొలాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఇరిగేషన్ ఏఈ మాట్లాడుతూ పసుపు వాగు కింద సాగు చేసే పంట పొలాలకు బోరుబావి, కెనాల్ సౌకర్యం లేకపోవడం వలన పంట పొలాలు ఎండుతున్నాయని ఇరిగేషన్ డి ఈ బలరాం దృష్టికి తీసుకువెళ్లగా పది రోజుల నుండి 15 రోజుల వరకు చెక్ డ్యామ్ ద్వారా పసుపు వాగుకు నీరు అందిస్తామని తెలిపారు. అప్పటివరకు ప్రత్యమ్నాయంగా చుట్టుపక్కల రైతుల బోరుబావిల నుండి ఎండుతున్న పంట పొలాలకు నీటిని అందించే విధముగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు, ఇరిగేషన్ ఏఈ భూజంధర్, ఏఈఓ సాయిలు, గంగాధర్, రాములు, జై రామ్ తదితరులు ఉన్నారు.

## ఐదవ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు




**చట్టం రెంజల్ :** రెంజల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి లసిం గారి భూమయ్య మాట్లాడుతూ. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఐదవ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు చేపడుతున్న ప్రభుత్వానికి నిమ్మకు నిలెత్తినట్టుగా లేదని ఎద్దేవా చేశారు . ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధంగా ప్రతి ఒక్కరూ ప్రశ్నించే హక్కు ఉంటుందని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో శాంతియుతంగా ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపడితే అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రగా ఖండించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణిచివేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎస్సీ రిజర్వేషన్ నాలుగు రకాల ఏ బి సి డిలుగ వర్గీకరణ అయ్యేవరకు వరకు గ్రూపు వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ, తో పాటు అన్ని రకాల ఉద్యోగ ఫలితాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. నిలుపుదల చేయని యెడల రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో తగు బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బండారు పోశెట్టి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కిన్నెర మోహన్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి లసిం గారి నరేష్, కార్యదర్శి రవి ప్రసాద్, ప్రభాకర్, శ్యామ్, రవితేజ, బసవ, పర్వయ్య, పోశెట్టి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మాహంతంలో హోలీ సంబరాలు



**చట్టం, నవీపేట్ :** నవీపేట్ మండలం మహంతం గ్రామంలో హోలీ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హోలీ సంబరాలలో గ్రామ పెద్దలు, యువకులు, పిల్లలు ఒకరికొకరు రంగులు జల్లుకొని శుభాకాంక్షలు తెలుపుతూ హోలీ పండుగను జరుపుకున్నారు. హోలీ రంగులతో గ్రామం మొత్తం రంగుల మాయమైంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, యూత్ సభ్యులు గౌతమ్, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుందలో లాయర్లు ఘనంగా హోలీ సంబరాలు



**చట్టం బిచ్కుంద ;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని బిచ్కుంద జూనియర్ సివిల్ జడ్జ్ న్యాయస్థానంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాష్ పటేల్ ఆధ్వర్యంలో హోలీ పండుగ ఘనంగా నిర్వహించి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు ప్రకాష్ మాట్లాడుతూ .ఈ రంగుల పండుగ హోలీని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవాల నడుమ సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ లాయర్ లక్ష్మణరావు, మల్లేశం విట్టల్ రావు , విట్టల్ , శివాజీ ,శంకర్ పటేల్ ,పురుషోత్తం, రాజు దేశాయ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకులు ఘనంగా హోలీ సంబరాలు



**చట్టం బిచ్కుంద ;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున అప్ప షట్కార్ హోలీ పండుగ లో స్వయంగా పాల్గొని కార్యకర్తలకు రంగులు పూసి, హోలీ పండుగ శుభాాంక్షలు తెలియజేశారు. అప్ప మాట్లాడుతూ .ఈ రంగుల పండుగ హోలీని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవాల నడుమ సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలని వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో బిచ్కుంద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయిల్ సెట్ కార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, మాజీ ఉప సర్పంచ్ నాగరాజు, మాజీ ఎంపీటీసీ గుండె కల్లూరు రాజీ పటేల్, బొగడ మీద సాయిలు, హాజీ బాలాజ్, మైనార్టీ నాయకులు ఖలీల్, గోపనపల్లి గంగారాం సార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా హోలీ సంబరాలు




**చట్టం రామగుండం కమిషనరేట్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. హోలీ పండుగను పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి ముందుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కి రంగులు పూయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ అధికారులు, సిబ్బందికి రంగులు పూసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ వేళ అధికారులు సిబ్బంది పరస్పరం రంగులు పూసుకోవడంతో పాటు బ్యాండ్ వాయిద్యాలతో పోలీస్ కమిషనర్, అధికారులు, సిబ్బంది, అందరు ఆనందం తో నృత్యాలు చేశారు. అనంతరం ఈ సంబరాల్లో పాల్గొన్న చిన్న పిల్లలకు పోలీస్ కమిషనర్ మిఠాయిలను అందజేసారు. ఈ హోలీ వేడుకలను పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి కుటుంబంలో సంతోషాలు, వెల్లువిరియాలని, ఈ హోలీ పండుగ మీ జీవితాలను రంగుల మయం చేయాలని తెలిపారు.ఈ వేడుకల్లో మంచిర్యాల డిసిపి ఎ,భాస్కర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘువేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ , ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, టాస్క్ ఫోర్సు ఎసిపి మల్ల రెడ్డి , ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, సిసి హరీష్, ఎస్.ఐ, ఆర్ ఎస్ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'హంటర్ కు పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు

- **జిల్లా పోలీసుశాఖకు విశేష సేవలందించిన హంటర్ (జాగిలం) అనారోగ్యంతో మృతి.**
- **ఘననివాళి అర్పించిన జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల**
- **పలు హత్య, దొంగతనాల కేసులను ఛేదించడంలో "హంటర్" విశేష ప్రతిభ.**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా పోలీస్ శాఖకు విశేష సేవలందించిన 'హంటర్' అనే జాగిలం అనారోగ్యంతో మృతి చెందింది. నుంచి 'హంటర్' పలు నేర కేసుల్లో కీలక పాత్ర వహించిందని ఎస్పీ తెలిపారు. గురువారం మధ్యానం అనారోగ్యంతో మృతి చెందగా.. జిల్లా పోలీసు కార్యాలయంలో 'హంటర్' పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా పోలీసు శాఖకు 'హంటర్' చేసిన సేవలు వెలకట్టలేనివని.. చిరస్మరణీయమైన సేవలు అందించిందని ఎస్పీ కొనియాడారు. జాగిలం మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాల పాటు పోలీసు అధికారులు, సిబ్బంది మౌనం పాటించారు. బెల్జియం మలినోస్ జాతికి చెందిన జాగిలం 'హంటర్' మార్చ్ 11, 2022న జన్మించింది. రంగారెడ్డి జిల్లాలోని కెనైన్ ట్రైనింగ్ సెంటర్ ఐఐటీఏ మొయినాబాద్‌లో 8 నెలల శిక్షణ పూర్తి చేసుకుంది. శిక్షణ సమయంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి, నిర్మల్ జిల్లా పోలీస్ శాఖలో ఫిబ్రవరి 01, 2022 నుంచి నేర విభాగంలో విధులు నిర్వర్తిస్తు, విఐపి, వీవిఐపి బందోబస్తులో విధులు నిర్వర్తిస్తు, పలు హత్య, దొంగతనాల కేసులను ఛేదించడంలో 'హంటర్' ప్రతిభ కనబరిచింది. విధి నిర్వహణలో మాత్రమే కాకుండా పలు జాతీయ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లో పాల్గొని ప్రతిభ చాటింది. 'హంటర్ కు పోలీసు లాంఛనాలతో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు ప్రేమ్ కుమార్, కృష్ణ, ఆర్ఐలు రాంనిరంజన్, శేఖర్, రమేష్, ఎస్ఐ లింబాద్రి, ఆర్.ఎస్ఐ లు, జాగిలంల సంరక్షకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 16 న బాసరలో అష్టావధానం





**చట్టం, బాసర;** విశాఖపట్నం వాస్తవ్యులు ప్రముఖ అవధానులు బొల్లాప్రగడ శశిశర్మచే అష్టావధానం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు, పద్యకవులు, సంస్కృతభాషా ప్రచార సమితి ఆదిలాబాదు నిజామాబాదు ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు బి. వెంకట్ కవి, కడారి దశరథ్,శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు నిర్మల అంబికనాథశర్మ ముధోల్ విలేఖర్లకు ఒక ప్రటనలో తెలిపారు. ఈ నెల 16 న బాసరలోని శారదా నగర్ లో గల కోటి కోటి పార్థివ లింగస్తూప సాహితీ ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము హాల్లో మధ్యాహ్నము 3 గంటల నుండి ఈ అష్టావధానం కార్యక్రమము ఉంటుందని చెప్పారు. సభకు సంచాలకులుగా పద్యకవులు బొందిడి పురుషోత్తమరావు, ప్రాశ్నికులుగా డా.కోవెలశ్రీనివాసాచార్యులు (నిషిద్ధాక్షరి), కడారి దశరథ్ (సమస్యాపూరణం),బి.వెంకట్ (దత్తపది), పీసర శ్రీనివాస్ గౌడ్ (వర్ణన), గంగుల చిన్నాన్న (న్యస్తాక్షరి), కొండూరు పోతన్న (ఛందోభాషణము), జాదవ్ పుండలీక్ రావు పటేల్ (ఆశువు), బసవరాజు (అప్రస్తుతప్రసంగం) లు పాల్గొననున్నారని చెప్పారు. కవులు, కళాకారులు, మేధావులు, సాహితీవేత్తలు, రచయితలు పాల్గొనవచ్చని చెప్పారు.

## పటేల్ ఇంట్లో నేత్రపర్వంగా హోలీ పండుగ



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం భైంసా కమల జిన్ని ఫ్యాక్టరీలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు నారాయణరావు పటేల్ నివాస గృహంలో తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రకుతి పర మైన రంగులతో హోలీ పండుగ ఘనంగా జర్పుకున్న హోలీ పండుగ తన మనమలు రిసిథ్. దర్ష్.మరియు దృవస్ .తో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హోలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు పండుగ తన మనుమలతో జరుపుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు ముదురు నియోజకవర్గంలో ప్రతి మండల గ్రామాలలో ప్రజలు అందరూ కలిసిమెలిసి ప్రకృతి పరమైన రంగులతో హోలీ వేడుకలను జరుపుకోవాలని అనావైతిగా వస్తున్న సనాతన ధర్మ సాంప్రదాయక బద్ధమైన హోలీ వేడుకలను జరుపుకోవడం మన ధర్మం అని తెలుపుతూ అనంతరం హోలీ పండుగ వేడుకలను శుభాకాంక్షలు తెలియడానికి వచ్చిన కార్యకర్తలకు అలింగణం చేసుకుంటూ వివిధ రకాల రంగులను ముందుటన దిద్దుకొని హోలీ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకొని నియోజకవర్గం ప్రజలకు హోలీ పండుగ వేడుకలను శుభకాంక్షలు తెలిపారు.

## ముధోల్ నియోజకవర్గంలో ఘనంగా హోలీ వేడుకలు



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం బాసర మండల కేంద్రంలో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు.రంగులతో ఆడుకుంటూ ఆనందించే ఏకైక పండుగ హోలీ. ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు హోలీ పండుగను కుటుంబ సభ్యులతో స్నేహితులతో ఘనంగా జరుపుకుంటారు ఇక్కడి మండలంలోని గ్రామ ప్రజలు.హోలీ పండుగను హోలికా పూర్ణిమ పురస్కరించుకొని నిర్మల్ జిల్లా బాసర మండలపరిధిలోని గ్రామాలలో హోలీ సందడి మొదలైంది. ఆయా కాలనీలో ఎక్కడ చూసినా అదే రంగులుకనిపిస్తున్నాయి. చిన్న పిల్లల నుంచి యువకులు,వృద్ధుల వరకు ఒకరిని ఒకరు రంగులు పూసుకుని ఎంతో ఆనందంగా పండుగ జరుపుకుంటు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. జీవితాల్లో ఆనందాన్ని నింపడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశం అని బాసర గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. రంగులతోనే కాకుండా డీజే సౌండ్ మధ్య ఆట,పాటల నృత్యాలు మగ పురుషులు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సామూహికంగా రంగులు దిద్దుకుంటూ కేరింతలు వేస్తూ ఒకరినొకరు ఆ లింగన్నం చేసుకుంటూ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని రసాయన రంగులతో ఆడకుండా సేంద్రియ రంగులతో ఇక్కడి గ్రామ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో హోలీ పండగను ఉంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

## నవీపేట్ లో ఘనంగా హోలీ సంబరాలు



**చట్టం, నవీపేట్ :** నవీపేట్ మండల కేంద్రంలో యువకులు హోలీ పండగను పురస్కరించుకొని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఒకరికి ఒకరు రంగులు పోసుకొని హోలీ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నవీపేట్ మండల కేంద్రంలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు నవీపేట్ పట్టణ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో హోలీ పండుగ ప్రశాంతంగా జరుపుకున్నారు. హోలీ సంబరాలలో యువకులు, చిన్నారులు, పెద్దలు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**చట్టం ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ తమ నివాసగృహం ఎస్ ఎస్ కాటన్ జిన్నింగ్ మిల్లులో కార్యకర్తలతో కలిసి హోలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు అంతకుముందు కార్యకర్తలు చిన్నారులు స్థానిక శాసనసభ్యులు రామారావు పటేల్ను నూతన తిలకం దిద్ది సహజమైన వివిధ రంగురంగుల రంగులను వేసి, ముచ్చడి పండ్లు కొబ్బరి ముక్కలతో కూడిన ప్రత్యేక హారాన్ని అందించి నేత్రపర్వంగా హోలీ వేడుకలను జరుపుకొని అందరూ ఆనంద ఉత్సవంతో హోలీ వేడుకలను ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు బంధువులు వివిధ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## రంగుల కేలి అందమైన హోలీ

- **ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావ్ పటేల్**



**చట్టం, భైంసా :** బైంసా పట్టణంలోని స్థానిక దారబ్జి జిన్నింగ్ ఫ్యాక్టరీలో శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి హోలీ వేడుకలో ప్రజా ట్రస్ట్ చైర్మెన్ భోస్లే మోహన్ రావ్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ రావ్ పటేల్ ముధోల్ నియోజక వర్గ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఒకరికొకరు రంగులు పూసుకుని ఆహ్లాదకరమైన వాతావరణంలో స్నేహపూర్వకభావంతో హోలీ సంబరాలు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి రంగులతో హోలీ పండుగ వేడుకలు జరుపుకోవాలని పవిత్ర హోలీ పండుగను పురస్కరించుకొని ఎవరు కూడా మద్యానికి గురై కొట్లాటలు గొడవలు పెట్టుకోకూడదని అందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుతూ ప్రతి ఒక్కరికి తమ ఆశీస్సులు అందించారు అంతకుముందు తమ నివాసంలో నాయకులతో కలిసి హోలీ పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు

## బాసరలో శతాబ్ది శిల్పాల గుర్తింపు

- **వేయి ఏళ్ల శిల్పాలను పరిరక్షించాలి..**
- **పురావస్తు పరిశోధకులు డా. ఈమని శివనాగిరెడ్డి**



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని పాప హరీశ్వర పురాతన ఆలయం వద్ద గత కొన్ని దశాబ్దాల కాలం నుండి ఉన్న శిల్పాలను గుర్తించిన పురాతన శాఖ పర్యవేక్షణ గుర్తించారు. పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి సరస్వతి నిలయంగా పేరుగాంచిన బాసరలోని పాపహరేశ్వర స్వామి దేవాలయం ముందు వేయేళ్ళ నాటి శిల్పాలు ఆదరణ లేక నిర్లక్ష్యంగా పడి ఉన్నాయని, పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీ ఈ ఓ డా. ఈమని శివనాగిరెడ్డి అన్నారు. కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు, స్థానిక చరిత్ర కారులు బలగం రామ్ మోహన్ అందించిన సమాచారం మేరకు ఆయన శుక్రవారం నాడు బాసర పరిసరాల్లోని చారిత్రక ఆనవాళ్లు, శిథిలాలయాలు, శాసనాలను పరిశీలించారు. ఆంజనేయ స్వామి ఆలయం ముందు క్రీ.శ. 11 వ శతాబ్దం జైన శాసనాన్ని , గణేశాలయం లో క్రీ.శ. 8 శతాబ్ది నాటి 5 అడుగుల ఎత్తున్న బాదామి చాళుక్య గణేశ శిల్పం చారిత్రక ప్రాధాన్యత గలవని, పాపహారేశ్వరాలయం ముందున్న క్రీ.శ. 9, 12 శతాబ్ది లకు చెందిన జైన యక్షిణి, భైరవ, లింగం, నంది, గణేశ, సతి శిలలు, దాన శాసనాలు, విరిగిన శిలా తోరణాలను భద్రపరచి భావి తరాలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో బలగం రామ్ మోహన్, శిల్పులు బీ.సుధాకర్ సింగ్, ధర్మేంద్ర కిరణ్, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి;** జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కుటుంబ సభ్యులతో కలిసి హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. హోలీ పండుగలో భాగంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీలు అవినాష్ కుమార్, రాజేష్ మీనా, అధికారులు, కలెక్టర్ క్యాంపు కార్యాలయ సిబ్బంది, పలువురు పాత్రికేయులతో కలిసి హోలీ పండుగను జరుపుకున్నారు. పరస్పరం ఒకరినొకరు రంగులు పూసుకుంటూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు సిబ్బందికి మిఠాయిలు పంచారు. జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగను నిర్వహించుకోవాలని సూచించారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
శనివారం
15.03.2025


# పంచతంత్ర కథలను పిల్లలతో పంచుకుందాం

- **ఈ వేసవిలో చిన్నారులకు అన్ని కథలు నేర్పిద్దాం**

ప్రపంచ సాహిత్యానికి భారత దేశం అందించిన గొప్ప పుస్తకం పంచతంత్రం. క్రీ.శ.5వ శతాబ్దంలో విష్ణుశర్మ అనే పండితుడు సంస్కృత భాషలో రచించిన ఈ గ్రంథం ఎన్నో ప్రపంచ భాషలలోకి అనువదింపబడి,ఎంతో ప్రాచుర్యం పొందింది.తన వద్ద విద్య నేర్చుకోవడానికి వచ్చిన విద్యార్థులకు పాఠ్యగ్రంథంగా ఈ పుస్తకాన్ని ఆయన రచించాడు. ఐదు భాగాలుగా విభజించిన ఈ పుస్తకం అనేక చిన్నచిన్న కథలతో కూడి ఉంది. మానవ జీవితంలో అవసరమైన ఎన్నో ధర్మాలను,నీతి సూత్రాలను కథల రూపంలో, ఆసక్తికరమైన కథనంతో, జంతువులు మరియు పక్షుల పాత్రల ద్వారా విష్ణుశర్మ బోధించాడు. పూర్వం అమరశక్తి రాజునకు ఉన్న ముగ్గురు కొడుకులు చదువు సంధ్యలు లేక మూర్ఖుల వలె తయారయ్యారు. ఎంత ప్రయత్నించినప్పటికీ వారికి చదువుపై శ్రద్ధ కలుగలేదు. మనోవేదన చెందిన రాజు తన బాధను మంత్రుల వద్ద వ్యక్తపరచి మార్గం చెప్పుమని అన్నాడు.ఒక మంత్రి విష్ణుశర్మ అనే పండితుడి గురించి చెప్పి,అతనికి రాకుమారులను అప్పగింపుమని సలహా ఇచ్చాడు. రాజు విష్ణుశర్మను పిలిపించి,రాకుమారుల చదువు విషయమై తన ఆవేదనను వివరించి, నా బిడ్డలకు విద్యాబుద్ధులు నేర్పుమని కోరగా, సరే అని ఒప్పుకొని నీ బిడ్డలను నీతిశాస్త్ర కోవిదులను చేస్తానని చెప్పి రాకుమారులను తీసుకొని వెళ్ళాడు. వారికి బోధించదలచిన పాఠ్య ప్రణాళిక కొరకు కొన్ని కథలను స్వయంగా రచించి, కొన్ని కథలను సేకరించి, పంచతంత్రమును రచించాడు.అడవిలోని జంతువులలాగా పెరుగుచున్న రాజ పుత్రులకు అడవి జంతువుల, పక్షుల మాటలుగా నీతులతో కూడిన కథలు చెప్పిస్తూ క్రమంగా వారిని పరిపూర్ణ మేదస్సు కలవారిగా చేయవచ్చని గ్రహించాడు.ఆ కథలను వారికి చెప్పి, నీతిని బోధించి ఆరు నెలలలో వారిని నీతిశాస్త్ర కోవిదులను చేసి,రాజుకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు. పంచతంత్రం ఒక అద్భుతమైన కల్పిత కథల సంకలనం. పంచతంత్రం 5 విభాగాల 69 కథల సంపుటి.కథలలోని పాత్రలు ఎక్కువగా జంతువులు మరియు పక్షులు.పాత్రల పేర్లు వాటి మనస్తత్వాన్ని, సహజ ప్రవృత్తినీ,గుణాన్ని సూచిస్తూ ఉంటాయి.పావురమునకు చిత్రగ్రీవుడని,ఎలుకకు హిరణ్యకుడని,గద్ద కు జరద్గవమని, కుందేలుకు దీర్ఘకర్ణం అని,కాకికి లఘుపతనకమని,జింకకు చిత్రాన్గుడు అని, తాబేలుకు మందరుడు అని,నక్కకు విచిత్రుడని,గుడ్లగూబకు ఉపమర్ధుడు అని,కొంగకు దీర్ఘ ముఖుడని,మొసలి కి క్రకచము అని పేర్లు పెట్టి,వాటి మధ్య జరిగిన సంఘటనలను కథలుగా చెప్పి,మంచి చెడులు, స్నేహము శత్రుత్వం, సహాయం ఆపదలు అర్థమయ్యేలా వివరించాడు. ఈ కథలు చిన్నారులను ఆకట్టుకునేలా, అర్థవంతంగా, నీతిని తెలియచేసేవిగా ఉన్నాయి. సంభాషణలో సామెతలు,ఉపమానాలను జోడించి, ఎంతో ఆసక్తికరంగా మలిచాడు విష్ణుశర్మ. సమాజం గురించి, వ్యవస్థ, మానవ ధర్మం గురించిన ఎన్నో విషయాలు కథలలో మిళితమై ఉన్నాయి. పంచతంత్రం ఒక ప్రాంతానికి, ఒక కాలానికి పరిమితం కాకుండా చిరస్థాయిగా నిలిచిపోయే విశ్వవిజ్ఞాన గ్రంథం.ప్రతిభాగం ఒక ప్రధాన కథను కలిగి ఉండి, దీనిలో ఒక పాత్ర, మరొక పాత్రతో కథ చెబుతున్నట్లు పలు పిట్ట కథలు ఉంటాయి.ఒక కథాంశం వేరొక దానిలో ప్రారంభమవుతాయి.ఈకథలు కాకుండా, పాత్రలు కూడా వాటి ఉద్దేశ్యాన్ని వివరించడానికి ఉంటాయి. ఇందులోని జంతువుల, పక్షుల పాత్ర మానవుల మనస్తత్వానికి దగ్గరగా ఉంటాయి.ఇది మానవుల కొరకు మంచి మాటలను పక్షుల,జంతువుల ద్వారా చెప్పించినటువంటి ఒక అద్భుతమైన గ్రంథము. పంచతంత్రం 5 విభాగాలుగా ఉండి,ప్రతీ విభాగానికి ఒక విశిష్టమైన, విలక్షణమైన లక్ష్యం కనపడుతుంది. "మిత్ర లాభము" లో మిత్రుల వలన లాభములు,"మిత్ర భేదము" లో మిత్రుల మధ్య భేదములు, "అపరిక్షితకరకం" లో అనాలోచితంగా వచ్చే నష్టాలు,"లబ్దప్రణాసం" లో ఏ నష్టమూ లేకుండా ప్రమాదాల్లోంచి బయటపడటం,"కాకోలు కీయం" లో యుద్ధము,శాంతి, బలమైన శత్రువుని ఓడించే పథకాలు ఉన్నాయి.మొదటి నాలుగు భాగాలలో జంతువులు, పక్షులు ప్రధాన పాత్రలు కాగా, ఐదవ దానిలో మనుషులు ప్రధాన పాత్రలు. ఈ కథల ద్వారా మనిషి ఎలా బ్రతకాలో, ఏ సమయాల్లో ఎటువంటి తంత్రం ప్రయోగించాలో, రాకుమారు లకు బోధించాడు. ఈ



కథల ద్వారా వారు ప్రపంచంలో మంచి,చెడు, నీతి, నియమాలు,ఆత్మవిశ్వాసం,కాలానికి అనుకూలంగా నిర్ణయాలు, వ్యూహరచన,నేర్పరితనం అవగాహన చేసుకున్నారు.ఈ కథలన్నీ విన్న రాజ కుమారులు తమ కర్తవ్యమును గుర్తించి జ్ఞానులుగా మారారు. తల్లిదండ్రులారా! పంచతంత్ర కథలను మీ పిల్లలకు తప్పక పరిచయం చేయండి. జంతువులు పక్షుల మాటలతో ఉండి ఆశక్తి కలిగించేవిగా ఉన్న ఈ కథలను ఓ అర గంటైనా వారితో కూర్చుని కథలను చదివించండి. చదివి వినిపించండి.

**గడప రఘుపతిరావు**
**రాష్ట్ర ఉత్తమఉపాధ్యాయ అవార్డు గ్రహీత.**
**9963499282 raghupatiraog@gmail.com**

## ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నివాసంలో ఘనంగా హోలీ సంబురాలు



**చట్టం నేరడిగొండ :** హోలీ పండుగ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నెరడిగొండలోని తన నివాసంలో హోలీ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మహిళలు, నాయకులు, యువకులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నివాసానికి చేరుకొని ఎమ్మెల్యే తో హోలీ పండుగను రంగులు పూస్తూ ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సైతం మహిళలకు, నాయకులకు, యువకులకు రంగులు పూస్తూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని శాంతి యుత మార్గంలో అందరూ పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని పోలీసు వారు సూచించిన తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

## కుటుంబ సభ్యులతో కలిసి హోలీ సంబురాలు జరుపుకున్న పోచారం



**చట్టం న్యూస్ మోస్రా :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి బంజారాహిల్స్ లోని నివాసంలో తన మనుమలు రిషిక్ రెడ్డి, రుషాంక్ రెడ్డి లతో కలిసి హోలి సంబురాలలో పోచారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు అందరూ కలిసి జరుపుకునే హోలీ పండుగ మన అందరి జీవితాల్లో కొత్త రంగులు నింపాలని, కామదహనం చేసి, రంగులు చల్లుకుని, ఆనందం పంచుకుని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని పోచారం హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## శాంతినగర్ కాలనీలో ఘనంగా హోలీ సంబురాలు



**చట్టం, పెద్ద అంబర్పేట్ :** పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధి 4వ వార్డులోని శాంతి నగర్ కాలనీలో హోలీ వేడుకలను స్థానికులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి యువతీ యువకులు, పిల్లలు అందరూ కలిసి కాలనీలో తిరుగుతూ రంగులు జల్లుకుంటూ సంబరంగా వేడుకలు చేసుకున్నారు.హోలీ వేడుకల్లో చిన్నపెద్ద అనే తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సహాలతో కేరింతలు కొట్టారు. హోలీ రంగులతో కాలనీ మొత్తం రంగుల మాయమైంది. యువత డీజే పాటలకు నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగి తేలిపోయారు. ఈ సందర్భంగా ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ హోలీ సంబరాల్లో కులమతాలకు అతీతంగా కాలనీవాసులు అందరూ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం...




**చట్టం, రామకృష్ణాపూర్:** సూర్యాపేట నియోజకవర్గ శాసనసభ్యులు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రశ్నించినందుకు అసెంబ్లీ నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేయడంతో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో శుక్రవారం సాయంత్రం బిఆర్ఎస్ నాయకులు కలసి కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అసెంబ్లీ నుండి వారిని సస్పెండ్ చేయడం అప్రజాస్వామిక పద్ధతిని, కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ పోకడలకు పోతుందని మండిపడ్డారు. అయన సస్పెండ్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్, మాజీ కౌన్సిలలర్లు రేవెల్లి ఓదేలు, పోగుల మల్లయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామిడి కుమార్, కొండ కుమార్, ఆశనవేని సత్యనారాయణ, పిల్లి సతీష్, గోనె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం కమనీయం...



**చట్టం, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి 25వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలో భాగంగా శుక్రవారం ఉదయం యాగశాల ఆరాధన, మూల మంత్రమూర్తి మంత్ర సహిత సుదర్శన నరసింహ హవనం, బలిహరణ పూజా కార్యక్రమాలను వేద మంత్రోచరణ మధ్యన ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ వేడుకలలో భాగంగా మహిళలు కోలాటాలు ఆడతూ ముఖ్య అతిథులుగా హాజరైన సింగరేణి అధికారులకు ఘన స్వాగతం పలికారు. సాయంత్రం శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకుల నేతృత్వంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కనుల పండుగగా తిలకించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మధ్యాహ్నం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని భక్తులందరూ పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి భగవంతుని కృపకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం సత్యనారాయణ దంపతులు, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్ దంపతులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో మందుల కరువు



**చట్టం రామయంపేట్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శాఖ ఆరోగ్య శాఖ కానీ ప్రభుత్వ ఆస్పత్రుల్లో మందులు ఇవ్వమంటే ప్రిస్క్రిప్షన్ చూసేదాకా ఇవ్వమని అంటారు. ప్రిస్క్రిప్షన్ చూసిన తర్వాత మందులు లేవని చేతులెత్తేస్తారు పేషెంట్ కు మింగుడు పడని అంశమే అయినా అది కాస్త పేషెంట్ కు మేము ఇవ్వలేమని సంకేతం, మరియు బయట మందుల షాపుల్లో కొనుక్కోవాలని ఇండికేషన్ ఇస్తున్నట్లు పలు ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ దావనకాలలో పలుసార్లు ఇండెక్స్ పెట్టిన మందులు ఎందుకు రావు అని సాధారణ రోగి ప్రశిస్తున్నాడు. విటమిన్ డి క్యాప్సూల్స్ ఎన్నిసార్లు పోయిన ఎన్నిసార్లు అడిగినా రామాయంపేటలో, పిహెచ్సి ధర్మారంలో లేవు అనే మాటనే కానీ ఉన్నాయి అని ఏనాడు ఇవ్వలేరు. ఇదేనా ప్రభుత్వ దవాఖాలలో చూసేది తీరు. ప్రజలు ఎన్నో ఆశలతో ఎంతో నమ్మకంతో వస్తారు కానీ, ప్రభుత్వ దవాఖాలలో సిబ్బంది తీరు వారిని విస్మయానికి గురి చేస్తుంది దవాఖాన సిబ్బంది తీరు చూస్తే వారి ప్రాణం ఉంటదా పోతదా అన్నట్లు ప్రవర్తన ఉంటుంది. అందుకొరకు వారిలో అనగా ప్రభుత్వ దవాఖాన సిబ్బంది ప్రవర్తనలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దవఖాన సిబ్బంది ముఖ్యంగా సెలవులలో ఉండే స్టాఫ్ నర్స్ ఎంతైనా ముఖ్యమైన ఆమెను , ఓపిక ఉన్న ఆమెను గాని, బాధ్యత తెలిసిన ఆమెన్ గాని ఉంచాలని కోరుకుంటున్నారు. ధర్మారంలో ఇంతకుముందు సూపరింటెండెంట్ డబ్బులు ఇస్తే గాని అందులోని సిబ్బంది కూడా సెలవులు ఇవ్వని పరిస్థితి అటువంటి వారిని క్షమించరాదు. ఇప్పటికైనా సిబ్బంది ప్రవర్తనలు మార్పు ఎంతకైనా రావాలని ఆ భగవంతున్ని, సూపర్ ఇండెంట్ ను కోరుకుంటున్నారు దవాఖానకు వచ్చే పేషెంట్లు తక్కువైన ఎక్కువ చేయాలని వారి వారి ప్రవర్తన ముఖ్యమని అంటున్నారు. ఎప్పుడైనా చిరాకు పడ్డట్టు చేయరాదు అని కోరుకుంటున్నారు.

## హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు



**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదుతో పాటు రూ.10 వేలు జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్ తీర్పునిచ్చినట్లు కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. నాగిరెడ్డిపేట మండలం మాల్తుమ్మెద గ్రామానికి చెందిన కర్రె రామకృష్ణయ్యకు అదే వర్గానికి చెందిన కర్రె రాజయ్యకు కొన్నేళ్లుగా భో వివాదం ఉంది. ఈ విషయమై అక్టోబరు 17, 2020న కులపెద్దల సమక్షంలో మాట్లాడటానికి కొడుకు ప్రవీణ్ తో కలిసి పంచాయితీకి వెళ్లారు. పంచాయితీలో మాట్లాడుతుండగానే ఆగ్రహానికి గురైన కర్రె రాజయ్య.. కర్రతో రామకృష్ణయ్య తల, నడుముపై కొట్టడంతో అక్కడే కుప్పకూలి పోయాడు. వెంటనే రామకృష్ణయ్యను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య బాలమణి ఫిర్యాదు మేరకు అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఉద్దేశ్యపూర్వకంగానే రాజయ్య నేరం చేసినట్టుగా పోలీసులు కోర్టులో రుజువు చేయడంతో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.

## కార్మికవాడల్లో ఘనంగా హోలీ సంబరాలు...




**చట్టం, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కార్మికవాడల్లో హోలీ పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా మహిళలు, చిన్నారులు, యువకులు కలసి హోలీ ఆడుతూ ఒకరిపై ఒకరు రంగులను చల్లుకుంటూ నెత్తిపై కోడిగుడ్లు పగలగొడుతూ హోలీ సంబరాలలో మునిగితేలారు. మరి ముఖ్యంగా చిన్నారులు కేరింతలు కొడుతూ రంగు నీళ్లు కలుపుకొని ఒకరిపై ఒకరు పోసుకున్నారు. దింతో కార్మిక వాడాలన్ని రంగుల మయంగా మారాయి. ఠాగూర్ స్టేడియం క్రీడాకారులు హోలీ ఆడుతూ స్థానిక ఎస్సై జి.రాజశేఖర్, రెండవ ఎస్సై లలితకు హోలీ పండుగ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## మండలంలో ఘనంగా హోలీ వేడుకలు



**చట్టం ధర్పల్లి. ;** ధర్పల్లి మండలంలో శుక్రవారం హోలీ వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాల మధ్య వేడుకలు జరుపుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రముఖులు మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బెల్ట్ షాప్ లో మద్యం పట్టుకున్న పోలీసులు



( **చట్టం ప్రతినిధి కామారెడ్డి** ) గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని మాచారెడ్డి ఎస్ఐ అనిల్ కుమార్ అన్నారు. మాచారెడ్డి మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఇద్దరు వ్యక్తులు అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం అమ్ముతురాన్న నమ్మదగిన సమాచారం మేరకు వారి షాపులను రైడ్ చేసి వారి షాపులో అక్రమంగా అమ్మడానికి నిలువ ఉంచిన మద్యం బాటీలను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందనీ ఎస్సై తెలిపారు. ఈ రెండు షాపుల లో సీజ్ చేసిన మద్యం విలువ సుమారుగా 9000/ రూపాయలు వరకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు..

## బిచ్కుంద పోలీస్ స్టేషన్లో ఘనంగా హోలీ సంబరాలు ..



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కార్యాలయములో సిఐ జగదం నరేష్, ఎస్ఐ మోహన్ రెడ్డి, ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. హోలీ పండుగను పురస్కరించుకొని పోలీస్ సిబ్బంది కార్యాలయమునకు చేరుకొని సిఐ ఎస్ఐతో కలిసి రంగులు పూయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి రంగులు పూసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## శివ్వంపేట మండలంలో ఘనంగా హోలీ పండుగ

- **అన్నిగ్రామాల్లో బందోబస్తు నిర్వహించిన శివ్వంపేట పోలీసులు**



**చట్టం, శివ్వంపేట :** తెలంగాణ ప్రజలు సాంప్రదాయబద్ధంగా జరుపుకునే హోలీ పండుగలో భాగంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు హోలీ పండుగ వేడుకలను శుక్రవారం నాడు ఘనంగా జరుపుకున్నారు. ఒకరోజు ముందుగానే కామ దహనం కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరిగింది. హోలీ పండుగ వేడుకల్లో పార్టీలకతీతంగా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అన్ని గ్రామాల్లో మీ ప్రజలు జరుపుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి, ఎంపీపీల ఫోరం మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు, కల్లూరి హరికృష్ణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్తా, టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రమణ గౌడ్, జెడ్పి కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తా, వారాల గణేష్, మల్లేష్ యాదవ్, కిసారపు రాజు గౌడ్, బాసంపల్లి ప్రభు లింగం గౌడ్, మంజరి నాగభూషణం, మెతుకు మల్లేష్, బిజెపి మండల శాఖ అధ్యక్షులు పెద్దపులి రవి, ప్రముఖ వ్యాపారవేత్త గౌరెల్లి వెంకట నరసింహారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింత స్వామి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్ద గళ్ళ లక్ష్మీ నరసయ్య, వంజరి కొండల్, దొడ్ల అశోక్, బాసంపల్లి కృష్ణ గౌడ్, బాసంపల్లి రామా గౌడ్. త్రినేష్ గౌడ్, హోలీ పండుగ సందర్భంగా శివ్వంపేట మండలంలో పార్టీలకతీతంగా నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా అన్ని గ్రామాలలో పెద్దలు చిన్నారులతో అన్ని గ్రామాలు రంగు రంగుల వెల్లువతో, కళకళలాడాయి. అన్ని గ్రామాల్లో హోలీ పండుగ వాతావరణం నెలకొంది.హోలీ పండుగ సందర్భంగా మండల తహసిల్దార్ కమలాద్రి , ఎస్సై మధుకర్ రెడ్డి, ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా.. మండల విద్యాధికారి కే బుచ్చా నాయక్.. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి.రవి, గౌరవ అధ్యక్షులు, ఇసుగారి మల్లేష్, స్థానిక జర్నలిస్టులు మండల ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## పుట్టగొడుగుల వెలసిన బెల్ట్ షాపులు మామూళ్ల మత్తులో ఎక్సైజ్ సిబ్బంది



**చట్టం రెంజల్ :** రెంజల్ మండల పరిధిలో బెల్టుషాపులు పుట్టగొడుగుల వేసిన బెల్ట్ షాపులు మామూళ్ల మత్తులో ఎక్సైజ్ సిబ్బంది. వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మద్యం షాపులు బందులో భాగంగా బెల్ట్ షాపులలో 180 ఎంఎల్ బాటిల్ కు 250 అధిక ధరలకు విక్రయిస్తు సొమ్ము చేసుకున్న, చోద్యం చూస్తున్న ఎక్సైజ్ సిబ్బంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 21 సంవత్సరాలు పైబడిన వారికి మద్య విగ్రహించాలని నిబంధనలున్న ఉన్న ఇరవై ఒక లోబడి ఉన్న యువకులకు మద్య విక్రయించి ప్రోత్సహిస్తున్నారని ఆవేదం వ్యక్తం చేశారు . కుటుంబంలో కలతలు రేపుతున్న బెల్ట్ నిర్వాకులకులకు ఎక్సైజ్ సిబ్బంది అండదండలతో ఇష్టానుసారంగా బెల్ట్ షాపుల నిర్వాహకులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్జాగా బెల్ట్ షాపులలో సిటింగులు, ఏర్పాటు చేసి సొమ్ము చేసుకున్న నాకెందుకులే అని చందంతో ఎక్సెస్ సిబ్బంది వ్యవహరిస్తున్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి...



**చట్టం, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాకతీయ కాలనీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ లీడర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య గుండెకు సంబంధించిన వ్యాధితో బాధ పడుతూ హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇటీవలే కోలుకొని డిశ్చార్జ్ అయ్యి తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి శుక్రవారం గోపతి రాజయ్య ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని వారికి మనోధైర్యం కల్పించారు. సంబంధిత రిపోర్టులను క్షుణ్ణంగా పరిశీలించి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీపరంగా ఆయనకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పార్టీ అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, మాజీ వార్డు మెంబర్ గోపతి బానేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, మాజీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## BRS పార్టీ ఆధ్వర్యంలో నేడు అన్ని మండలాలలో నిరసన కార్యక్రమం



**చట్టం న్యూస్ బాన్సువాడ:** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల కేంద్రంలో మాజీ మంత్రి BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బాన్సువాడ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ మంత్రి ప్రస్తుత సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డిని ఉద్దేశపూర్వకంగా అసెంబ్లీలో ప్రస్తుత నడిచే సెషన్ సమావేశాలకు సస్పెండ్ చేసినందుకు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వపు వైఖరికి నిరసనగా .. బాన్సువాడ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా లో 1532025 (శనివారం) నాడు ఉదయం 11 గంటలకు బాన్సువాడ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం కలదు కావున బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు రాగలరని మనవి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సారు... ఆదుకోండి..

- **సీఎం రిలీఫ్ ఫండ్ ఇవ్వండి..**



చట్టం కామారెడ్డి ప్రతినిధి; బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి..కామారెడ్డి జిల్లా కేంద్రంలోని భారత్ రోడ్ చిన్న కసబ్ గల్లికి చెందిన అరె కటిక ఎకే గోపాల్ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందాడు అసలే పేద కుటుంబం కావడం ఆపై ఆరెకటిక గోపాల్ మృతి చెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకుంది అయితే గోపాల్ వైద్య ఖర్చుల నిమిత్తం తన తల్లి ఏకే విట్ట బాయి రూ. 6 లక్షలు అప్పు చేయడంతో ప్రస్తుతం ఆమె అప్పు తీర్చలేని పరిస్థితిలో ఉన్నది గోపాల్ కొన్ని సంవత్సరాలుగా మంచంకే పరిమితం అయ్యాడు ఆసుపత్రి బిల్లులు తీసుకొచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ పెట్టిన సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో తన తల్లి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది కావున ప్రభుత్వం స్పందించి తమ కుటుంబని ఆదుకోవాలని గోపాల్ తల్లి కామారెడ్డి శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి ,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ స్పందించి తమకు న్యాయం చేసి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయాలని కోరారు.

## మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత




**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు మాచారెడ్డి ఎస్సై అనిల్ తెలిపారు. గురువారం బండ రామేశ్వర్ పల్లి వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు ట్రాక్టర్లను పట్టుకున్నామన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రోజూ ఏదో ఒక చోట ఇసుక ట్రాక్టర్ ను పట్టుకుంటున్నా కామారెడ్డి సిరిసిల్ల రహదారి వెంబడి ఉన్న వాగు నుంచి ప్రతి రోజూ ఇసుక అక్రమ రవాణా సాగుతూనే ఉంది.

**ఇసుక డంపులు సీజ్**

నిజాంసాగర్ మండలం అచ్చంపేట పంచాయతీ పరిధిలోని మరుపల్లిలో ఇసుక డంపులను ను అధికారులు సీజ్ చేశారు. అక్రమంగా ఇసుక డంప్ చేశారనే సమాచారం మేరకు బుధవారం ఎస్సై సాయిబాబ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. అనుమతి లేకుండా 18 ట్రాక్టర్ల ఇసుకను తీసుకొచ్చి డంప్ చేశారని గుర్తించారు. కాగా అదే ప్రాంతంలో మరిన్ని ఇసుక నిల్వలు ఉన్నాయని, వాటిని సీజ్ చేయలేదని స్థానికులు అంటున్నారు.

## కవయిత్రి మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- **కుమ్మర ( శాలివాహన ) సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు**



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి )** కవయిత్రి మొల్లమాంబ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కామారెడ్డి కుమ్మర ( శాలివాహన ) సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కుమ్మరి రాములు, దకురి మోహన్ లు అన్నారు. కవయిత్రి మొల్ల 585 వ జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఆమె చిత్రపటానికి కుమ్మర ( శాలివాహన ) సంఘం సభ్యులతో కలిసి పూలమాలు వేసి మొల్లమాంబ సేవాలను స్మరించుకుని కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మరులకు ప్రతి రాజకీయ పార్టీ రాజకీయ అవకాశాలు కల్పించాలని, కుమ్మర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వారి కులవృత్తిని అభివృద్ధి చేసుకునేందుకు నిధులు విడుదల చేయాలన్నారు. ప్రస్తుతం ముందు ముందు జరగబోయే స్థానిక ఎన్నికలలో కుమ్మరులకు ప్రతి రాజకీయ పార్టీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసిలకు స్థానాలను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సత్తయ్య ( రిటైర్డ్ టీచర్ ), దకురి ప్రవీణ్, కుమ్మరి యాదగిరి, కుమ్మరి కృష్ణ ( టీచర్ ), కుమ్మరి గోపాల్, కుమ్మరి లక్ష్మణ్, కుమ్మరి మధు తదితరులు పాల్గొన్నారు.

## 'ఆధునిక దోబీ ఘాట్ల నిర్మాణానికి కృషి'



**నంద్యాల :** నంద్యాలలో ఆధునిక దోబీ ఘాట్ల నిర్మాణానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని, అందుకు సంబంధించి స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు రజక కార్పొరేషన్ చైర్‌పర్సన్ సావిత్రి తెలిపారు. శుక్రవారం నంద్యాలలోని ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన ఆమె ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నంద్యాల జిల్లా కేంద్రంలో రజక వర్గానికి సంబంధించిన 7వేల మంది యువత విద్యావంతులుగా ఉన్నారని, వారికి మోడ్రన్ దోబీ ఘాట్లను నిర్మించి ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. రజకుల సమస్య లను పరిష్కరించేలా రజక మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంస్థల్లో దోబీకి సంబంధించిన ఉద్యోగాలను రజకులకే కేటాయించేవిధంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. వైద్య, ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులు భర్తీచేసేందుకు వైద్య శాఖ మంత్రికి ఇటీవలే వినతిపత్రం అందజేశామని చెప్పారు.

## 'కాశినాయన జ్యోతి క్షేత్రాన్ని కాపాడుకోవాలి'




**నంద్యాల :** కాశినాయన జ్యోతి క్షేత్రం కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బుగ్గన చంద్రమౌళీశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం నంద్యాల వీహెచ్‌పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మార్చి 7వ తేదీన జ్యోతి క్షేత్రంలో ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేసిన శౌచాలయాలను అటవీశాఖ అధికారులు కూల్చివేశారన్నారు. అయితే ఈ సందర్భంగా నెలకొన్న ఆందోళనకర పరిస్థితులకు క్షమాపణ కోరుతూ ఆ నిర్మాణాలను తన సొంత నిధులతో పునర్మిస్తామని మంత్రి లోకేశ్ సోషల్ మీడియా ద్వారా పంచుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. బజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, శేషసాయి, నాగరాజు, విశ్వనాఉథరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు



**చట్టం /పరకాల ;** పరకాల పట్టణంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.డప్పు చప్పులతో పరకాల బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా బస్టాండ్ రాజధాని హోటల్ వరకు ర్యాలీగా పరకాల పట్టణ ప్రజలకు కులమతాలకతీతంగా అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగులు చల్లుకున్నారు. పరకాల పట్టణ ప్రజలందరికీ శుభాకాంక్షలు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తరుపున శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ హోలీ మన జీవితంలో మరిన్ని రంగులు అద్దాలని.. ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య రంగుల పండుగ సంబురాలను జరుపుకోవాలని కోరుకుంటూ పరకాల పట్టణ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి భిక్షపతి ని మర్యాద పూర్వకంగా కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజీరెడ్డి, కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, మాజీ కౌన్సిలర్లు పంచగిరి జయ్యమ్మ మడికొండ సంపత్ కుమార్, మార్క ఉమ రఘుపతి,బండి రాణి సదానందం,పసుల లావణ్య రమేష్, వెంకటస్వామి మడికొండ శీను ఒంటేరు సారయ్య ఏకు రాజు తోట రవీందర్ సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి,ఒంటెరు శ్రవణ్,గడ్డం శివ,పబ్బ శ్రీనివాస్, ఒంటేరు శ్రావణ్ బొమ్మకంటి చంద్రమౌళి విష్ణు జైపాల్ గడ్డం శివ మోహన్ అనిల్ సాదిక్ పాషా ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సామజిక కార్యక్రమానికి విజయవంతం చేయండి

- **జిల్లా యాదవ ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్**



**చట్టం, ముదోల్ :** జరగబోయే సమావేశానికి బీసీ సోదరులు బీసీ మేధావులు హాజరవాలన్నారు, జాతీయ బీసీ సంఘం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ముధోల్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి కే గురు ప్రసాద్ యాదవ్, నేతృత్వం లో తెలంగాణలో సామాజిక న్యాయ సాధన ప్రజ సామ్య పరిరక్షణ కొరకు ప్రత్యామ్ బీసీ ఇంక్లూడ్స్ ఓ బి సి ఎస్ సి ఎస్ టి ఆర్ మైనారిటీ రాజకీయ పార్టీ ఆనివర్యం అన్న అంశంపై సామాజిక న్యాయ జెఏసి మండల స్థయి ఆధ్వర్యంలో 101 మంది మేధావులతో విద్యార్థులు సామాజిక రాజకీయ ఉద్యమకారులతో కానిషిరాం జయంతిని పురస్కరించుకొని సమయం ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు లంచ్ ఉంది స్థలం డిక్కి ఆఫీస్ మీటింగ్ ఆల్ నాల్గ వంతస్తు సామ్రాట్ కాంప్లెక్స్ కేజీ ఆఫీస్ ఎదురుగా రవీంద్ర భారతి దగ్గర హైదరాబాద్ ప్రొఫెసర్ ప్రభంజన యాదవ్ గారి చైర్మన్ సామాజిక న్యాయ జేఏసీ గారి ఆధ్వర్యంలో బీసీ పార్టీ సమావేశం కు అందరు హాజరు కావాలన్నారు, బీసీ ప్రజలు బీసీ మేధావులు బీసీ రాజకీయ నాయకులు బిసి పరిశ్రామికవేతలు బీసీ విద్యార్థులు నీతో పాటు ఎస్సీ ఎస్టీ మైనార్టీ అన్ని మేధావర్గాలు రేపు జరగబోయే సమావేశంలో పాల్గొనాలని తీర్పునిస్తూ జాతీయ బీసీ సంఘం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే గురుప్రసాద్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వైభవంగా హోలీ సంబరాలు



**చట్టం, శంషాబాద్ :** శంషాబాద్ మండలం నర్ఖూడ గ్రామంలో హోలీ సంబరాలు తోటి స్నేహితులు ఘనంగా జరుపుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా యువకులు రంగులతో ముంచెత్తారు.యువకులు రంగులు జల్లుకుంటూ అంగరంగ వైభవంగా వేడుకలు చేసుకున్నారు. యువత బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ సంబరాలో మునిగి తేలిపోయారు. యువత రంగులు జల్లుకొని హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు ఒకరికొకరు రంగులు జల్లుకొని ఆనందంగా వేడుకలను ఆస్వాదించారు. ఈ సమావేశంలో జగ్గా సురేష్ బాబు ముదిరాజ్, కమ్మరి ప్రకాష్ చారి, డీజే మహేష్ యాదవ్, గుర్రంపల్లి మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ భవన్ లో ఘనంగా హోలీ సంబరాలు



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని మారుతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ సభ్యులందరూ గణేష్ భవన్ లో కామ దహన కార్యక్రమము మరియు హోలీ పండుగ సంతోషంగా ఉల్లాసంగా జరుపుకున్నారు. ఇందులో అధ్యక్షులు గడ్డం సతీష్ రెడ్డి మరియు కోశాధికారి హేమంత్ కుమార్,ఉపాధ్యక్షులు గీతా సాయి రెడ్డి, స్నేహ తదితరలు కాలనీవాసులందరూ పాల్గొని హోలీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీలో ప్రతి పండుగను ఇదేవిధంగా కలిసిమెలిసి జరుపుకుంటామని తెలిపారు.

## అనాథులకు అన్నదాన కార్యక్రమం

- **మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు**



**చట్టం, భైంసా :** మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో యం ఆంజనేయులు చేస్తున్న సేవలు అమోఘం అని పియసిఎస్ వైస్ చైర్మన్ చాకేటి లస్మన్న అన్నారు.మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఫుడ్ బ్యాంక్ భైంసా ఆధ్వర్యంలో ఈరోజు భైంసా మండలం వానల్ పాడ్ గ్రామ సరిహద్దులో ఇటుక బట్టిల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మీర్జాపూర్ సొసైటీ వైస్ చైర్మన్ చాకెటి లస్మన్న హాజరై దాదాపు 50 మందికి ఉచిత అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలు ఆంజనేయులు చేస్తున్న సేవలు అద్భుతమని.. అదేవిధంగా 4 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఫుడ్ బ్యాంక్ భైంసా ఆధ్వర్యంలో ఇప్పటివరకు 22000 వేయిల మంది నిరుపేదలకు అన్నదానం చేయడం సామాన్య విషయం కాదని ఈయన నిరంతరం ఓ మహా యజ్ఞంలా కొనసాగిస్తున్న ఈ సేవాకార్యక్రమాలకు ప్రతిఒక్కరి సహాయ సహకారాలు అందచేయాలని కోరారు.

శుక్రవారం క్రీ.శే ఎస్.అమృత వర్ధంతి సందర్భంగా జ్ఞాపకార్థంగా జ్ఞాపకార్థంగా కుమారుడు ఎస్. రఘునాథ్ (రిటైర్డ్ ఏ డి ఏ ఆర్థిక సహాయంతో 50 మంది నిరుపేదలకు అన్నదానం చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులుకు నీరు పేద నిరుపేద కుటుంబ సభ్యుల అభినందించారు.

## సీఎం దిష్టిబొమ్మ దహనం



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా శుక్రవారం కామారెడ్డి, వేల్పూర్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. అసెంబ్లీలో ప్రతిపక్షాల గొంతు నొక్కే సంస్కృతి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు ప్రతిపక్ష నాయకులపై ఇష్టానుసారం మాట్లాడితే స్పీకర్ స్పందించకపోగా వారిని వెనుకేసుకు రావడం తెలంగాణ సమాజం చూస్తుందన్నారు. అన్ని పార్టీలను స్పీకర్ హోదాలో ఉన్నవాళ్లు సమానంగా చూడాలని కోరారు. మాజీ ప్రభుత్వ గంప గోవర్ధన్ , టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎంకే. ముజీబుద్దిన్ ఆదేశాల మేరకు దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించామని బి ఆర్ ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బి ఆర్ ఎస్ నాయకులు జూకంటి ప్రభాకర్రెడ్డి, గేరిగంటి లక్ష్మీనారాయణ , ఆంజనేయులు, భాను తదితరులు పాల్గొన్నారు.

## దళిత కుటుంబాలకు ఇసుక ర్యాంపులు కేటాయించాలి

- **మాల జన సమితి డిమాండ్**



**చట్టం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రం కాల బజార్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాల జన సమితి అధ్యక్షుడు చెట్టు సురేష్ మాట్లాడుతూ తరతరాలుగా దళిత కుటుంబాలు అనేక వివక్షలు ఎదుర్కొంటూ కూడు కోసం గూడు కోసం నిత్య అవస్థలు పడుతూ అనారోగ్య పాలవుతూ జీవితం గడుపుతున్నారని చెట్టి సురేష్ అన్నారు. షెడ్యూల్ కులాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కమిషనర్ చైర్మన్ ఈ ప్రాంతంలో నివసించే దళితులను స్థితిగతులపై సమగ్ర అవగాహన ఉంది కాబట్టి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పినపాక నియోజకవర్గంలో దళితులపై దయచూపి ఈ ప్రాంతంలోని దళిత కుటుంబాలకు ప్రత్యేకమైన ఇసుక ర్యాంపు సొసైటీలను ఏర్పాటు చేసి దళితులకు ఆర్థికంగా అభివృద్ధి పరచాలని కోరుకుంటున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో చెట్టి మల్లేష్. జూపల్లి ధ్రువ కుమార్, ఎనోస్ తదితరులు పాల్గొన్నారు

## హనుమకొండ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో హోలీ సంబరాలు

- **ఉత్సాహంగా పాల్గొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు**



**చట్టం/హనుమకొండ ;** జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తన క్యాంపు కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, టీజీవో ప్రతినిధులు, అధికారులతో కలిసి హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌ను కలిసి స్వీట్స్ అందజేసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, ఉద్యోగులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొని, శుభాకాంక్షలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెడుపై విజయమే హోలీ అర్థం అని, ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, హనుమకొండ టీజీవో అధ్యక్షుడు మురళీధర్ రావు, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆకవరం శ్రీనివాస్ కుమార్, మేన శ్రీను, యం. కిరణ్మయి, శ్రీప్రియ, పవిత్ర, శ్రీ లక్ష్మి, హేమలత, ఫణి కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, అప్పయ్య, నవీన్ కుమార్, కోల రాజేష్, శ్రీనివాస్, మాధవ రెడ్డి, రఘుపతి రెడ్డి, వాసం శ్రీనివాస్, విక్రమ్, శ్రీనివాస్ రావు, వినోద్, సంతోష్, సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, రాజేశ్వర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎర్ర జెండాలను నామరుపాలు లేకుండా చేస్తామనడం ప్రధానికి తగదు

- ఎర్ర జెండాలను నామరుపాలు లేకుండా చేస్తామనడం ప్రధానికి తగదు.
- గత బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఉద్యమ కారులకు అన్యాయం
- తెలంగాణ సాయుధ పోరాట యోధులు రేవంత్ సర్కారు గుర్తించాలి.
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** దేశంలో 2026 నాటికి ఎర్ర జెండాలను నామరుపాలు లేకుండా చేస్తామనడం బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.శుక్రవారం నాడు హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గుట్టల్లో అనభేరి సింగిరెడ్డి అమరుల 77వ వర్ధంతి సందర్భంగా అసువులు బాసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుల స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం భూషణ గట్లల్లో అమరులైన అనభేరి ప్రభాకర్ రావు సింగిరెడ్డి భూపతిరెడ్డితో పాటు మరో 10 మంది అమరులు ముస్కు చోక్కరెడ్డి , ఏలేటి మల్లారెడ్డి అయిరెడ్డి భూంరెడ్డి, తూమోజు నారాయణ, నల్లగొండ దామోదర్ రెడ్డి, ఇల్లందుల పాపయ్య, పోరెడ్డి రాంరెడ్డి, నల్లగొండ రాజారాం, సిక్కోడు సాయిలు, రొడ్ల మాధవరెడ్డి తోపాటు మహ్మదపుర్ గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల వెంకన్న అసువులు బాసిన సమాధుల వద్ద పూలమాలలు వేసి చాడ వెంకటరెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం లేకుండా నేడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చేది కాదని గత బిఆర్ఎస్ కెసిఆర్ పాలనలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు తెలంగాణ ఉద్యమ కారులకు అన్యాయం చేశారని నేడు కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలొ తెలంగాణ సాయుధ పోరాట యోధులకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో పని చేసిన ఉద్యమ కారులకు న్యాయం జరిగేలా సాయుధ పోరాట యోధుల పేరు చరిత్ర పుటల్లో లిఖించే విదంగా హైదరాబాద్ లో అమరవీరుల స్మృతి వనం విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ సిపిఐ మండల కార్యదర్శి గడిపె మల్లేశ్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్య నారాయణ, యెడల వనేష్ కిష్టపురం లక్ష్మణ్, అందే అశోక్, హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు నాగేల్లి లక్ష్మారెడ్డి, గూడేం లక్ష్మి, ముద్రకొల రాజయ్య, అందే చిన్న స్వామి, బత్తుల బాబు, చాడ శ్రీదర్ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, కొయడకొమురయ్య,పిట్టల బాలయ్య, ఎగ్గోజు సుదర్శన్ చారి, బొజ్జపూరి రాజు, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామగల్ల నరేష్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల ప్రసాద్, మాజీ ఎంపిటిసి సభ్యులు పిట్టల సుధాకర్, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, మౌటం బాలయ్య, పొదిల కుమారస్వామి, ఇంద్రాల మల్లయ్య,అనభేరి ప్రభాకర్ రావు మనవరాల్లు భావాని, వాసంతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సామాజిక ఉద్యమకారుడు ప్రకృతి పర్యావరణం విశ్లేషకులు మండల జంపయ్య రాసిన అనభేరి సింగిరెడ్డి అమరుల పాటను, గడిపె మల్లేశ్, బొనగిరి శ్రీకాంత్, జక్కి మంజుల గానం చేసిన పాటల సిడిని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆవిష్కరించారు.

## మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు




**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో హోలీ పండగ ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతికి నిదర్శనం అని మాజీ సర్పంచ్ కే విమల లింగయ్య తెలియజేశారు. హోలీ పండగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని శుక్రవారం హోలీ పండుగను పురస్కరించుకొని గ్రామ ప్రజలతో కలిసి రంగులు పూసుకుని హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. హోలీ పండుగ ఐక్యతకు చిహ్నమని, జాతీయ సమైఖ్యతాభావంతో దేశంలో జరుపుకునే సంబరాల్లో హోలీ పండగ ఒకటి అని అన్నారు.ప్రజలు హోలీ ఆడిన తదుపరి బావులు, వాగులు, చెరువులు, స్నాలాలకు వెళ్ళొద్దని సూచించారు . ముక్యంగా చిన్న పిల్లల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, బయటకు వెళ్లకుండా తల్లితండ్రులు నియంత్రణ, పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## పెళ్లిరోజు రక్తదానం చేసిన ఎస్సై దాసా సుధాకర్




**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముత్తుకూరు మండలం గన్నవరం గ్రామానికి చెందిన దాసా సుధాకర్ దంపతుల 14వ వివాహ వేడుకల్లో భాగంగా తమ పెళ్లి రోజు శుభ సందర్భంగా భైంసా ఏరియా ఆసుపత్రిలో ఉచితంగా రక్త దానాన్ని అందించారు. అంతేకాకుండా పెళ్లి జరిగి 14 సంవత్సరాలు తమ దాంపత్య జీవితంలో గడిచినందుకు పట్నాలు కిలోమీటర్లు పరిగెడుతూ రికార్డు సృష్టించారు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు ఎస్సై సుధాకర్ 25 సార్లు పుట్టినరోజు పెండ్లి వివిధ నాయకుల జయంతి శుభ సందర్భంగా ఉచిత రక్తదానం ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్గంలో నడుస్తూ బుద్ధుని బోధనలు అనుసరిస్తూ ప్రతి ఒక్కరు ఈ సమాజంలో మంచి ఉన్నతమైన చదువులు చదివి ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంచి చదువులకై ఎస్సీ ఎస్టీ బీసీ పేద నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు అనేక ఉచిత విద్యను అందిస్తున్న నేపథ్యంలో దాన్ని సద్వినియోగం చేసుకొని మంచి చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలు ఎదగాలని కోరడం వారి యొక్క తపన, ఎటువంటి చెడు వేసనాలకు ముఖ్యంగా గంజాయి మద్యం ధూపానం వ్యసనాలకు దూరం ఉంటే మనిషి తమ నిత్యజీవితంలో మంచి ఆరోగ్యంగా మంచిగా ఉంటదని తెలుపుతూ అందరి పట్ల ఆప్యాయ అనురాగం బంధుత్వం కలిసి మెలిసి ఉంటే అంత సుఖమయంగా ఉంటారని తెలిపారు తమ వీధి నిర్వహణలో భాగంగా ఎక్కడున్న గాని అందరి పట్ల ముఖ్యంగా జర్నలిజం న్యాయవాది కానీ ఏ శాఖ పరమైన అందరికీ కలిసిమెలిసి తమ చిరునవ్వుతో ఉంటానని సమాజంలో పేదవారికి కొంతమేరకు దానం చేస్తే మానవ సేవ అని అంటారు దాసా సుధాకర్ ఇప్పటికే తమ బాల్యమిత్రుడైన బాసరలో నవీన్ అనే వ్యక్తి మృతి చెందగా తరగతి మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సాయం నేపథ్యంలో తమ పిల్లలను చివరి చదువు వరకు ఉచితంగా నేను చూసుకుంటానని హామీ ఇవ్వడంతో బంధువులు స్నేహితులు ఎంతో సంతోషపడ్డారు అంతేకాకుండా అనేక సామాజిక కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ తమదైన శైలిలో వృత్తిరీత్యా అన్ని విభాగాలు న్యాయపరమైన విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. ఈ నేపథ్యంలో తమ 14వ తమ సొంత గ్రామం గన్నరలో సొంత గ్రామం నందు వేడుకలు చేపట్టగా కొందరు బంధుమిత్రులు పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఓన్నీ గ్రామ సర్పంచ్ బాబరోళ్ల సురేష్ న్యాయవాది హల్దీకర్ శంకర్, హల్దేకర్ నాగేష్, అబ్బువార్ భీమ్రావు గౌతం, రాజేందర్, దత్త హరి పటేల్, మనోహర్ తదితర బంధుమిత్రులు గ్రామస్తులు పాల్గొన్నారు

## హోలీ పండగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనం : అదనపు కలెక్టర్



**చట్టం మెదక్ ప్రతినిధి :** హోలీ పండగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం హోలీ పండుగను పురస్కరించుకొని అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ కార్యాలయ అధికారుల సిబ్బందితో కలిసి రంగులు పూసుకుని హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ హోలీ పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. హోలీ పండుగ ఐక్యతకు చిహ్నమని, జాతీయ సమైఖ్యతాభావంతో దేశంలో జరుపుకునే సంబరాల్లో హోలీ ఒకటని అన్నారు. ప్రజలు హోలీ ఆడిన తదుపరి బావులు, వాగులు, చెరువులు, గోదావరిలో స్నాలాలకు వెళ్ళొద్దని, సరదా మాటున ప్రమాదం పొంచి ఉందని తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ముక్యంగా చిన్న పిల్లల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, బయటకు వెళ్లకుండా తల్లితండ్రులు నియంత్రణ, పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నలుగురి పై తేనెటీగల దాడి



**చట్టం :శంకరపట్నం :** శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన నలుగురి పై తేనెటీగల దాడి చేసిన ఘటనపై గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం తాడికల్ నుండి తిమ్మాపూర్ మండలంలోని నల్లగొండ లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు ద్విచక్ర వాహనంపై బయలుదేరి మార్గమధ్యంలో దుద్దెనపల్లి గ్రామ శివారులోని కెనాల్ వద్ద తేనేటి తీగలు మూకుమ్మడిగా వచ్చి వాహనం పైనున్న తాడికల్ గ్రామానికి చెందిన దుబ్బాక నరసయ్య( 50) అతని భార్య దుబ్బాక రజిత (45 )కుమార్తె సమ్మెట శ్రీజ (25 ) అల్లుడు సమ్మెట మహేందర్(31)నలుగురు కలిసి రెండు బైకుల పైన వెళుతున్న క్రమంలో నరసయ్య మహేందర్,ను తీవ్రంగా గాయపరిచాయి. రజిత, శ్రీజలను స్వల్పంగా గాయాలు చూసి గ్రామస్తులు 108 కి ఫోన్ చేయడంతో 108 సిబ్బంది గూడూరి సతీష్‌రెడ్డి పైలెట్ నర్రా సదన్ రెడ్డి,లు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ



**చట్టం రామగుండం :** రామగుండం నియోజకవర్గంలోని జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకార్యనిర్వాక కార్యదర్శి మంథని శ్రావణ్ జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ చేసి కార్యకర్తల నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని శ్రావణ్ మాట్లాడుతూ తెలంగాణ గడ్డపైన పార్టీ స్థాపించి దేశ రాజకీయాలు ప్రభావితం చేసే స్థాయికి జనసేన పార్టీ ఎదిగింది అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు ప్రస్తుత రాజకీయ ఆలోచనలకు భిన్నంగా సామాన్యుడు సైతం రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయగలరు అని రబ్బరు చెప్పులు వేసుకున్న యువతని రాజకీయాలకు తీసుకొచ్చి యువతకు రాజకీయాల్లో ఆసక్తి పెంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది అని తెలంగాణలో సైతం రానన్న రోజుల్లో జనసేన పార్టీ కచ్చితంగా ఆ బలమైన రాజకీయ శక్తి ఎదుగుతుందని మంథని శ్రావణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం మండల ఉపాధ్యక్షుడు మోతే రవికాంత్, ఉపాధ్యక్షుడు చెట్టి రాజశేఖర్, నాయకులు షంషీర్, జూల నవీన్, మనోజ్, రామచందర్, నరేష్, మనోజ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ పండుగ సంబరాలు




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** హోలీ పండుగ సందర్భంగా బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరా శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా పార్టీ కార్యాలయంలో హోలీ సంబరాలు జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు వంగ రామచంద్రారెడ్డి, గుండ్ల జనార్ధన్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కోకన్వీనర్ తొడుపునూరి వెంకటేశం, జిల్లా కార్యదర్శి పత్రి శ్రీనివాస్ యాదవ్, సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు కోడూరు నరేష్, కౌన్సిలర్ రాధ, మాజీ కౌన్సిలర్ బాసన్ గారి వెంకట్, ఎయిర్టెల్ వెంకట్ గౌడ్, సంతోష్ కుమార్, సునీల్, నరేష్, లక్కర్సు కృష్ణ, రాగారం శ్రీనివాస్, ఉమాపతి, బందారం కనకరాజు, తాటికొండ శ్రీనివాస్, బిజెపి నాయకులు అందరూ పాల్గొన్నారు.

## అమ్మ పరివార్ ఆశ్రమంలో అన్నదానం




**చట్టం రామగుండం :** రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మనాలి ఠాకూర్ దంపతుల పెళ్ళి రోజు సందర్భంగా 49 వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ హాజ్ కమిటి సభ్యులు అయిన సన ఫకృద్దీన్ ఆధ్వర్యంలో అమ్మ పరివార్ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అయిన అతర్ పాషా , శ్రీకర్, ప్రసాద్, షాహేద్, కిషోర్, అజ్జు , షాదాఫ్, కలిమ్ తదితరులు పాల్గొన్నారు

## ఆగని ఆనవాయితీ.... ఆచారంగా పిడుగుద్దులాట.



**చట్టం నవీపేట్ :** హోలీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం సాలురా మండలం హున్సా గ్రామంలో ఆనవాయితీని అనుసరిస్తూ గ్రామ ప్రజలు అట్టహాసంగా పిడుగుద్దులాటను నిర్వహించారు. గ్రామంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రంగులు పోసుకొని హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో కుస్తీ పోటీలను జరిపారు. కుస్తీ పోటీలు ముగిసిన తర్వాత గ్రామస్తులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు గ్రామ పొలిమేర వద్దకు వచ్చారు. పది నిమిషాల పాటు పిడుగుద్దులాట నిర్వహించారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పొలిమేరలో ఇరువైపులా కట్టెలను పాతి పొడవాటి తాడును కట్టారు. తాడుకు రెండు వైపులా గ్రామ ప్రజలు నిలుచుని ఆనవాయితీ ప్రకారం పిడికిలి బిగించి ఒకరికి ఒకరు కొట్టుకున్నారు. ఆనవాయితీ కొనసాగడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. సహకరించిన ప్రతి ఒక్కరికి గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. పిడిగుద్దులాట ప్రశాంతంగా జరగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. పిడిగుద్దులాటను తిలకించడానికి వివిధ రాష్ట్రాల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ప్రజలు భారీగా తలలి రావడంతో గ్రామంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న కుడా ఛైర్మన్



**చట్టం / పరకాల ;** సంగెం మండలం ఏల్గూర్ రంగంపేట లో ఉత్సవ కమిటీ మరియు గౌడ సంఘం తరపున నూతనంగా నిర్మించిన శ్రీ కంటమేశ్వర్య స్వామి దేవస్థానంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా స్వామివారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. దేవస్థానం నిర్మాణానికి ఇనగాల చారిటబుల్ ట్రస్టు తరపున సహాయాన్ని అందిస్తానని అన్నారు.


## రాష్ట్రంలో కక్షాపూరితమైన పరిపాలన ...



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ది కక్షాపూరితమైన పరిపాలన కొనసాగుతుందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలోని తెలంగాణ తల్లి ప్రాంగణం వద్ద ప్రధాన రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేయడం అమానుషం అన్నారు. ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాల మేరకు, పార్టీ అధిష్టానం పిలుపుమేరకు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశామన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకపక్షంగా కుట్ర పన్ని సస్పెండ్ చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, సొసైటీ ఛైర్మన్ ఏగుల నర్సింలు, నాయకులు శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఎరుకల సాయిలు, దేవదాస్, ఇమ్రాన్, బర్కత్, బబ్లు, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, నాగం రాజయ్య, అరవింద్ గౌడ్, నాగరాజు తదితరులు ఉన్నారు.

## కామారెడ్డి లో కలకలం...

- ఓ ఫ్యామిలీని ప్రమాదంలో పడేసిన గూగుల్ మ్యాప్ ..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** గూగుల్ మ్యాప్ ఆధారంగా ప్రయాణం చేసిన ఓ కుటుంబం కష్టాలపాలైంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ ఈసీఐఎల్ చెందిన ఓ కుటుంబం బాసర సరస్వతి సన్నిధిలో పిల్లలకు అక్షరాభ్యాసం చేసేందుకు బయలుదేరింది. అయితే వారికి దారి తెలియకపోవడంతో గూగుల్ మ్యాప్ను ఆధారంగా చేసుకుని శుక్రవారం తెల్లవారుజామున కారులో బయలుదేరారుఅయితే భిక్కనూరు వద్దకు రాగానే జాతీయ రహదారి గుండా కాకుండా భిక్కనూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వైపు నుంచి అంతంపల్లి గ్రామం వెళ్లే దారిని గూగుల్ మ్యాప్ చూపించింది. దీంతో వారు అలాగే వెళ్లగా అదుపుతప్పిన కారు పొదల్లోకి దూసుకెళ్లింది.మట్టిలో ఇరుక్కుపోయిన కారులో నుంచి అతికష్టంమీద బయటకు వచ్చిన వారు.. రోడ్డుపైకి వచ్చి 100కి ఫోన్ చేశారు. దీంతో పోలీసులు వచ్చి జేసీబీ సహాయంతో కారును బయటకు తీయించారు. అనంతరం వారు అదే కారులో బాసరకు బయలుదేరారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు



**చట్టం/ పరకాల ;** భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, సీనియర్ నాయకులను దుబాసి వీరస్వామి, పావుశెట్టి వైకుంఠం, దగ్గు సుధాకర్ రావు మరియు పరకాల పుర ప్రముఖులను, వ్యాపారస్తులను, కలిసి హోలీ శుభాకాంక్షలుతెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ రంగుల పండుగ హోలీ అందరికీ ఆనందం, ఐక్యత, స్నేహం తీసుకురావాలని ఆకాంక్షిస్తుఈ పండుగ దుర్మార్గంపై ధర్మ విజయాన్ని సూచిస్తూ, ప్రేమ, సౌహార్ద్రం పెంపొందించే సందర్భం.హింస, విభేదాలను దూరంగా పెట్టి, హిందూ సాంప్రదాయాలనుకుటుంబసభ్యులు, స్నేహితులతో సంతోషంగా హోలీ జరుపుకోవాలని అన్నారు.అందరికీ హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంబరాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, రాష్ట్ర నాయకులు దేవునూర్ మేఘనాథ్, మాజీ కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, నాయకులు మార్త బిక్షపతి, కుక్కల విజయ్ కుమార్, మార్త రాజ భద్రయ్య, బాసాని సోమరాజు, పావుశెట్టి శ్రీనివాస్, పాలకుర్తి తిరుపతి, కుంట మల్ల గణేష్, ఆకుల రాంబాబు, పాలకుర్తి ప్రతాప్, గాజుల రంజిత్, ముత్యాల దేవేందర్, మెంతుల సురేష్, పిట్ట కిషోర్, దామ సతీష్, సారంగ నరేష్, బైండ్ల రంజిత్, దాన్న సునీల్ కుమార్, వేముల అశోక్, సాదా మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అంగన్వాడీ కేంద్రాలకు ఒంటిపూట..




**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు ఎండల తీవ్రత దృష్ట్యా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కీలక ఆదేశాల మేరకు శనివారం ఉదయం 8 గంటల నుంచి 12:30 వరకు అంగన్వాడి కేంద్రాలను నిర్వహించాలని తెలిపారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## శాసనసభలో ప్రజాస్వామ్య విలువలకు పాతర



**చట్టం రామగుండం :** శాసనసభలో ప్రజాస్వామ్య విలువలకు పాతరేస్తూ, నిరాధార ఆరోపణలతో మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం దారుణమని రామగుండం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. రాష్ట్ర ప్రజలు, రైతులు, వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీసిన జగదీశ్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయడం అంటే ప్రశ్నించే గొంతుకను నొక్కే ప్రయత్నమే అన్నారు. జగదీశిరెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభ నుంచి సస్పెండ్ చేశారని స్పీకర్ పట్ల జగదీశెడ్డి అగౌరవంగా మాట్లాడలేదని అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## తూప్రాన్ లో ఘనంగా హోలీ పండుగ వేడుకలు



**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా తూప్రాన్ లో హోలీ హోలీల రంగ హోలీ చెమ్మ కేళిల హోలీ అంటూ హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హోలీ పండుగ హిందువుల వసంత పండుగ, ఇది రంగులు, ఆనందం మరియు మంచిని పంచుతుంది అని తెలిపారు. తూప్రాన్ కు చెందిన సి.అర్. హనీష్ వర్ధన్, హెచ్. నేనిక, హెచ్. ఝాయ్ ప్రతీక్, పి.రీయాన్స్ నాథ్ గౌడ్, పి.గాయిత్రిలు శుక్రవారం ఉదయం సప్త వర్ణాల రంగుల పొడి, రంగు నీళ్లను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ, నృత్యం చేస్తూ, పాటలు పాడుతూ హోలీని జరుపుకున్నారు. పండుగ కథనం ప్రకారం హోలీ పండుగ హిరణ్యకశిపుడి కుమారుడు ప్రహ్లాదుడిని రక్షించడానికి హోలిక మరణాన్ని గుర్తుచేస్తుంది. హోలీ పండుగకు ముందు రాత్రి హోలికా దహనం చేశారు. హోలీ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకుంటారు అని తెలిపారు. తూప్రాన్ పట్టణంలో ఘనంగా హోలీ సంబరాలు జరిగాయి. యువకులు, పిల్లలు, పెద్దలు సందడి చేశారు. స్నేహితులు అంతా కలిసి ఓచోట చేరి రంగులు చల్లుకొని సంతోషంగా గడిపారు. డీజే పాటలకు డాన్సులు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో సైతం హోలీ సంబరాలు చేసుకున్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై హోలీ సంబరాలు చేసుకున్నారు.

## రామగుండం బీజేపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా హోలీ సంబరాలు..!!



**చట్టం రామగుండం:** రామగుండం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో హోలీ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి హోలీ రంగులు చల్లుకొని సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, "హోలీ పండుగ ప్రజలందరికీ సోదరభావాన్ని, సమైక్యతను చాటే అద్భుతమైన పర్వదినం" అని పేర్కొన్నారు. హోలీ పండుగ ద్వారా ప్రజలందరికీ స్నేహభావం, శాంతి, ఆనందం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య బండారి శ్యామ్ కుమార్, ఎరుకొండ తిరుపతి, మాదరబోయిన రాకేష్, చింటూ, నాగరాజు, అపర్ణ, పద్మ, అందే రాజ్ కుమార్ చారి, జక్కుల ప్రవీణ్, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హోలీ పండగ గొప్పదనం ఎనలేనిది



**చట్టం, భూపాలపల్లి ప్రతినిది :** హోలి పండగ గొప్పదనము ఎనలేనిధి అని కుల వర్గాలకూ అతీతమూగ జరుపుకునే రంగుల పండగ హోలీ అనీ పీ ఆర్ టీ యు హన్మకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి అన్నారు స్థానిక ఎస్ వీ హోమ్స్ లో జరిగిన హోలీ వేడుకల్లో పెద్ద ఎత్తున టీచర్లు పాల్గొని వారినీ రంగులతో ముంచేత్తారు భారతీయ సంస్కృతి లో హోలీ గొప్ప పండగ అన్నారు ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు ఇటీవల జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పింగిలి శ్రీపాల్ రెడ్డీ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు పేరుపేరునా అభినందనలు తెలిపారు. ఈ వేడుకల్లో దేవి రెడ్డి మాలకొండ రెడ్డి, మంత్రి లింగమూర్తి, ఆలూరీ రమేష్, కర్ర యాకూబ్ రెడ్డి, పటేల్ శ్రీనివాస్ రెడ్డి, మాదిరెడ్డి మహిపాల్ రెడ్డి, కామీడి సతీష్ రెడ్డి, పిన్నింటి లక్ష్మారెడ్డి, చాడ గణేష్ రెడ్డి, ఆవుల విజయ్ కుమార్ రెడ్డి, బ్రహ్మం, కూతురు సుధాకర్ రెడ్డి, చల్ల రాజీ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు, దొంగల మహేందర్ రెడ్డి, చల్లగొండ పద్మాకర్ రెడ్డి, బాపూరావు, కామిడి శ్రీధర్ రెడ్డీ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్‌కు గనులు.. నిధులు ఇవ్వాలి

**చట్టం అనంతపురం :** విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం గనులు, నిర్వహణ నిధులు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఓబులు మాట్లాడుతూ... విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షిస్తామని కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ, జనసేన పార్టీలు ఎన్నికల ముందు హామీ ఇచ్చాయన్నారు. కేంద్ర మంత్రి కుమారస్వామి, సహాయ మంత్రి శ్రీనివాసవర్మ జనవరి 29న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించి, ప్యాకేజీ ప్రకటించారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ నిధులను అప్పులు తీర్చడానికే ఉపయోగించాలనీ పేర్కొనడం సరికాదన్నారు. కార్మికుల జీతాలు, ముడిసరుకు కొనుగోలు, నిర్వహణ పరికరాలు కొనేందుకు వినియోగించరాదని ప్రకటించారన్నారు. దీనిని బట్టి ప్యాకేజీ నిధులతో అప్పులు తీర్చి, ప్రైవేటు వారికి అప్పులులేని ప్లాంట్‌ను ధారాదత్తం చేయాలనే కుట్ర స్పష్టమవుతోందని ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రధాన సమస్య సొంత గనులు లేకపోవడమేనన్నారు. నాణ్యమైన స్టీల్ ఉత్పత్తి చేస్తున్న ప్లాంట్‌కు సొంత గనులు ఎందుకివ్వరని ప్రశ్నించారు. సొంతగనులు ఉన్న ప్లాంట్‌కు టన్ను రూ.వెయ్యిలోపు ముడి ఇనుప ఖనిజం దొరుకుతోందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ మాత్రం మార్కెట్‌లో టన్నుకు రూ.6వేల నుంచి రూ.8వేల వరకు వెచ్చించాల్సి వస్తోందన్నారు. ఈ భారమే ప్లాంట్‌ను కుంగదీస్తోందన్నారు. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, మున్సిపల్ యూనియన, ఆటో కార్మిక నేతలు పాల్గొన్నారు.



# నల్లవాడివి అని ఏడిపించిన రాధకి..

- బహుమతిగా కృష్ణుడు ఇచ్చిన కానుకే ఈ రంగుల పండుగ...!
- అమ్మ శ్రమలో ఎన్ని రంగులో..
- హోలీ పండుగ శుభాకాంక్షలు...



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** ఉదయాన్నే అమ్మ వేసే ముగ్గు రంగు తెలుపు. చల్లే కళ్లాపి ఆకుపచ్చ. గడపకు రాయాల్సింది పసుపు. నాన్నకు పెట్టాలి గోధుమ రంగు టీ. బాబు షూస్ పాలిష్ చేయాలి కదా నల్లగా. పాపాయికి కట్టాలి ఎర్ర రిబ్బన్. బట్టల సబ్బు రంగు నీలం. వంట గది నిండా మెటాలిక్ కలర్ పాత్రలే. కాటుక, తిలకం కంటే ముందు అమ్మకు అంటేది శ్రమ తాలూకు రంగులే. లోకానికి ఒకటే హోలి. అమ్మకు నిత్యం హోలి. నేడు అమ్మకే చెప్పాలి రంగు రంగుల కృతజ్ఞత. ప్రతి ఒక్కరి జీవితంలో రంగు రంగుల కలలు ఉంటాయి. అయితే స్త్రీలు ఆ రంగుల కలలను అందుకోవడంలో కొన్ని అడ్డంకులు ఉంటాయి. పరిమితులు ఎదురవుతాయి. వారు ఈ రంగులకు మాత్రమే అర్హులు అనే కనిపించని నియమాలు ఉంటాయి. పరిస్థితి చాలా మారినా స్త్రీ ఏదో ఒకదశలో రాజీ పడాలి. అయితే భారతీయ స్త్రీ ఆ రాజీని ఇష్టంగానే స్వీకరిస్తుంది. ముఖ్యంగా వివాహం అయ్యాక, తల్లిగా మారాక తాను కన్న రంగుల కలలన్నీ తన సంతానానికి ఇచ్చేస్తుంది. భర్త, పిల్లల సంతోషంలో తన సంతోషం వెతుక్కుంటుంది. వారి కేరింగ్ కోసం రోజూ అంతులేని శ్రమ చేస్తుంది. ఆ పనుల్లోనే ఆమెకు రంగుల ప్రపంచం తెలియకుండానే ఎదురవుతుంటుంది. అమ్మకు రంగులు తోడవుతాయి. అవి ఆమెను అంతో ఇంతో ఉత్సాహ పరచడానికి ప్రయత్నిస్తాయి. కావాలంటే గమనించండి. అమ్మ శ్రమలో తెలుపు రంగు అడుగడుగునా ఉంది. ఆమె నిద్ర లేవడమే పాలు పోయించుకోవాలి. ముగ్గు వేయాలి. పిల్లలకు స్కూలుకు సిద్ధం చేసి తెల్లటి పౌడర్ రాయాలి. వెన్న కంటే తెల్లనైన ఇడ్లీల కోసం రాత్రే పిండి గ్రైండర్‌లో వేసుకోవాలి. తెల్ల యూనిఫామ్ ఉతికి సిద్ధం చేయాలి. తెల్లటి ఉప్పు, పంచదార తాకకుండా ఆమెకు జీవితం గడవదు. మునివేళ్ళకు ఆ తెల్లరంగు పదార్థాలు తాకుతూనే ఉంటాయి. ఎండలో వడియాలూ? టెంకాయ తెచ్చి పగులగొట్టి కొబ్బరి తీయడం ఆమెకు గాక ఇంటిలో ఎవరికీ రాదు. రాత్రిళ్లు అత్తామామలకు పుల్కాల కోసం ఆశీర్వాద్ ఆటాతో చేతులు తెల్లగా చేసుకోవాలి. ఆమే అన్నపూర్ణ. తెల్లటి అన్నం ఆమె చేతి పుణ్యం. ఆ వెంటనే ఆమెకు ఆకుపచ్చ ఎక్కువగా కనపడుతుంటుంది. కూరగాయలన్నీ ఆ రంగువే. ఇంట్లో మొక్కలకు ఆమే నీరు పోయాలి. ఆకుపచ్చ డిష్‌వాషర్‌ను అరగదీసి గిన్నెలు కడిగి కడిగి చేతులు అరగదీసుకోవాలి. హెల్త్ కాన్షియస్‌నెస్ ఉన్న భర్త రోజూ ఆకుకూరలు ఉండాల్సిందే అంటాడుగాని పొన్నగంటి కూరో, కొయ్య తోటకూరో ఆకులు తుంచి కవర్‌లో వేయమంటే వేయడు. చేస్తే తప్ప ఆ పని ఎంత పనో తెలియదు. ఎరుపు రంగు అమ్మ పనిలో భాగం. ఇంటికి ఆమె ఎర్రటి జాజుపూతను అలుకుతూ ఉంటే వాకిలి నిండా మోదుగుపూలు రాలినట్లు అనిపిస్తుంది. అమ్మ ఉదయాన్నే స్నానం చేసి, దేవుడి పటాల ముందు నిలిచి అరుణ కిరణం లాంటి ఎర్రటి కుంకుమను వేలికొసతో అందుకొని, నుదుటి మీద దిద్దుకొని, దీపం వెలిగించాకే దేవుడు ఆవులిస్తూ నిద్రలేచేది. అమ్మ మునివేళ్ల మహిమకు సూర్యుడు కూడా ఆమె పాపిట్లో సిందూరమై ఒదిగిపోతాడు. ఎర్రటి ఆవకాయలు, పచ్చళ్లు చేతులను మంట పుట్టించినా అమ్మ చిర్నవ్వు నవ్వుతూనే ఉంటుంది. ఆమె చేయి కోసిన టొమాటోలు ఎన్ని వేలో కదా. అయితే అమ్మకు తనకంటూ కొన్ని రంగులు ఇష్టం. గోరింట పండితే వచ్చే ఎరుపు ఇష్టం.. మల్లెల తెలుపు ఇష్టం... తన ఒంటిపై మెరిసే నగల బంగారు వర్ణం ఇష్టం, మట్టి గాజుల రంగులు ఇష్టం, పట్టీల వెండి వర్ణం ఇష్టం, గోర్ల రంగులు ఇష్టం, కురుల నల్ల రంగు ఇష్టం,



**పిట్ల శ్రీనివాస్ సిద్దిపేట**
**చట్టం తెలుగు దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ సిద్దిపేట్**

తాంబూలపు ఎరుపు ఇష్టం, కొద్దిగా మొహమాట పడినా లిప్‌స్టిక్ రంగులూ ఇష్టమే. పసుపు ఇంటికీ, అమ్మకూ శుభకరం. పిల్లలకు చిన్న దెబ్బ తగిలినా పసుపు డబ్బా తీసుకుని అమ్మ పరిగెడుతుంది. తీరిక ఉన్నప్పుడు గడపలకు రాస్తుంది. తను తాగినా తాగకపోయినా పిల్లలకు పాలలో కలిపి ఇస్తుంది. ఇక బ్లూ కలర్ అమ్మకే అంకితం. గ్యాస్ స్టవ్ మీద నీలం రంగు మంట ఆమెను ఎప్పటికీ వదలదు. ఇక జీవితాంతం బట్టల సబ్బు, సర్ఫ్‌ను వాడుతూ బట్టలు శుభ్రం చేయడమో చేయించడమో చేస్తూనే ఉండాలి. కనీసం హార్పిక్ వేసి టాయిలెట్లు కడగరు ఇంటి సభ్యులు. అదీ అమ్మ చాకిరే. నీలి మందు వేసి తెల్లవి తళతళలాడించడం, ఇస్త్రీ చేయించడం ఆమెకు తప్పదు. బట్టల హోమ్‌వర్క్‌లు చేయిస్తే బాల్‌పాయింట్ పెన్నుల నీలి గుర్తులు ఆమె చేతుల మీద కనిపిస్తాయి. ఇక నలుపు ఆమెకు ఏం తక్కువ. బూజు నుంచి అంట్ల మసి వరకు ఆమెకు ఎదురుపడుతూనే ఉంటుంది. ఇవాళ హోలి. కనీసం ఇవాళ అయినా అమ్మకు విశ్రాంతినిచ్చి ఆమెకు ఇష్టమైన రంగుల్లో ఇష్టమైన బహుమతులు ఇచ్చి థ్యాంక్స్ చెప్పండి

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి

**చట్టం దర్మవరం :** విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని, పెండింగ్‌లో ఉన్న కార్మిక వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కళాజ్యోతి సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేసి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఇందులో శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ దిల్షాద్, సీఐటీయూ మండల కన్వీనర్ జేవీ రమణ, సీనియర్ నాయకులు ఎస్‌హెచబాషా, సీఐటీయూ మండల కోకన్వీనర్ ఆదినారాయణ, అయూబ్‌ఖాన, హైదరవలీ పాల్గొన్నారు.



## మంత్రాలయంలో భక్తుల కోలాహలం



**చట్టం మంత్రాలయం :** రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులతో మంత్రాలయం కోలాహలంగా మారింది. శుక్రవారం హోలీ సెలవు దినం, పౌర్ణమి శుభదినం కావటంతో దక్షిణాది రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. మఠం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. వేలాది మంది భక్తులు రావడంతో అతిథి గృహాలు, ప్రైవేట్ లాడ్జీలు భక్తులతో నిండిపోయాయి. అద్దె రూములు దొరకక మధ్వమార్గ్ కారిడార్ ముందే భక్తులు బసచేశారు. అన్నపూర్ణ భోజనశాల, మహాముఖద్వారం, ప్రధాన రహదారులు, రాఘవేంద్ర సర్కిల్, నదితీరం భక్తులతో కోలాహలంగా మారింది. గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. క్యూలైనన్లు, పరిమళప్రసాదం వద్ద భక్తుల సందడిగా మారింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని శ్రీమఠం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేప ట్టారు. సొంత వాహనాల్లో వచ్చిన భక్తులు ప్రధాన రహదారిపై ఇరు వైపులా పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ సమస్యతో భక్తులు, గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు.

**చెక్క రథంపై ప్రహ్లాదరాయలు**

రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు చెక్క రథంపై విహరించారు. శుక్రవారం మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల ఆశీస్సులతో పండితులు, అర్చకులు రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెక్క రథాన్ని వివిధ పుష్పాలతో అలంకరించి, వేద పండితుల మంత్రోచ్చరణాలు, మంగళ వాయిద్యాల మధ్య వజ్రాలు పొదిగిన ప్రహ్లాదరాయలను అధిష్టించి ఆలయ ప్రాగణం చుట్టూ ఊరేగించారు. అనంతరం ఊంజలసేవ నిర్వహించారు. అంతక ముందు స్వామి వారికి పాదపూజ చేశారు.

## భ్రమరాంబికాదేవికి కొబ్బరికాయల సమర్పణ



**చట్టం శ్రీశైలం :** శ్రీశైల మహాక్షేత్రంలో చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళవారం గానీ, శుక్రవారం రోజున గానీ భ్రమరాంబ అమ్మవారికి కుంభోత్సవం జరిపించడం సంప్రదాయం. ఇందులో భాగంగా ఈ సంవత్సరం ఏప్రిల్ 15 న కుంభోత్సవం నిర్వహించనున్నారు. అమ్మవారికి సాత్విక బలి నిర్వహించేందుకు కుంభోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఆ రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. శుక్రవారం అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు, కుంకుమలతో పూజాధికాలు నిర్వహించి అనంతరం అమ్మవారికి సమర్పించారు. ఈవో ఎం. శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. శ్రీశైలం మహాక్షేత్రంలో లోకకళ్యాణార్థం శుక్రవారం స్వామి, అమ్మవార్లకు ఊయల సేవ ఘనంగా నిర్వహించారు. గ్రామదేవత అంకాలమ్మకు విశేష పూజలు నిర్వహించారు. శ్రీశైల దేవస్థానం ధర్మపథంలో భాగంగా నిర్వహిస్తున్న నిత్యకళారాధన కార్యక్రమంలో శుక్ర వారం పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన రాధిక డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీతో సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. శ్రీశైల దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం కర్నూలు జిల్లాకు చెందిన కె. సురేష్ అనే భక్తుడు రూ.1,00,116 విరాళాన్ని ఏఈవో జి. స్వాములుకు అందజేశారు. హైదరాబాదుకు చెందిన పర్వతవర్ధనమ్మ ఆంజనేయులు అనే భక్తుడు రూ.1,25,000 విరాళాన్ని పర్యవేక్షకుడు ఎం. మల్లికార్జునకు అందజేశారు.

## బందోబస్తును పరిశీలించిన సీపీ



**కరీంనగర్ :** హోలీ పండుగ సందర్భంగా నగరంలోని ముఖ్య కూడళ్లు, ప్రార్థనా మందిరాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తును సీపీ పరిశీలించారు. శుక్రవారం సీపీ నగరంలోని పలు ప్రాంతాలలో స్వయంగా పర్యటించి బందోబస్తు పోలీసు అధికారులు, సిబ్బందితో మాట్లాడి సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనరేట్ ప్రజలకు సీపీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజాపాలనతో ప్రజలు సంతోషంగా ఉన్నారు



**ధర్మారం :** కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్‌లు అన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మండలం లోని గోపాల్‌రావుపేట, దొంగతుర్తి గ్రామాలలోని వేంకటేశ్వర స్వామి దేవాలయాలను దర్శించుకొని ప్రత్యే పూజలు నిర్వహించారు. నర్సింహులపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొని మొక్కు లు చెల్లించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో శాసనసభ్యులకు స్వాగతం పలికారు. అనంతరం ధర్మారం మండల కేంద్రంలో హోలీ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని ప్రజలను ఇబ్బంది పెట్టిందని, ఈ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు సన్మానిం చారు. మార్కెట్ చైర్మెన్ లావుడ్య రూప్లా నాయక్, వైస్ చైర్మెన్ అరిగె లింగయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, బ్లాక్ 2 అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొదారి హన్మయ్య, దేవి జనార్దన్, పాలకుర్తి రాజేశం గౌడ్ తదిత రులు పాల్గొన్నారు.

## పాలకుల నిర్లక్ష్య వైఖరి, అహంకార దోరణితో ప్రజల ఇబ్బందులు



**చట్టం సుభాష్‌నగర్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు అష్టకష్టాల్లో ఉన్నారని, అనేక సమస్యలతో తల్లడిల్లుతున్నారని పాలకుల నిర్లక్ష్యవైఖరి దోరణితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన హోలీ వేడుకల్లో పాల్గొని పార్టీశ్రేణులు, అభిమానులతో కలిసి నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ పాలకుల అహంకార ధోరణి, అబద్ధాలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు అధికార కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీయే ప్రధాన ప్రతిపక్షమని ప్రజలు గుర్తించారు కాబట్టేవిజయం చేకూర్చి పెట్టారని అన్నారు. కార్యకర్తలు కష్టపడి పనిచేశారని, ఇది మోదీ చరిష్మా అని అన్నారు. రానున్న రోజుల్లో కార్యకర్తలు, సమాజం కలిసి మెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ వై సునీల్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, వాసాల రమేశ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో



**చట్టం పెద్దపల్లి:** మాజీమంత్రి జగదీశ్‌రెడ్డిని గురువారం అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేయడాన్ని నిరసిస్తూ కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. దీంతో కొద్దిసేపు ఇరువైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజుకుమార్ మాట్లాడుతూ ఇది ప్రజాపాలన కాదని, నియంతృత్వ పాలన అని, బీఆర్ఎస్ పార్టీ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ తీరును ప్రజలు నిరసిస్తున్నారన్నారు. అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నదన్నారు. నూనేటి సంపత్, మోహన్‌రావు, సలెంద్ర రాములు, చంద్రశేఖర్, లైశెట్టి బిక్షపతి, కార్తీక్ పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
శనివారం
15.03.2025


# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

- **గ్రామాలభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది**
- **అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్క లబ్ధిదారునికి అందేలా చూస్తా**
- **ఆశిరెడ్డిపల్లిలో వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..**



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ఆయా గ్రామాలల్లో సుమారు రూ.95 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా సుబ్బక్కపల్లి గ్రామంలో సీసీ రోడ్డు మరియు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం టేకుమట్ల, పంగిడిపల్లి, పెద్దంపల్లి, వెలిశాల, గరిమిళ్లపల్లి గ్రామాలల్లో ఎస్సీ కాలనీలల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు, పంచాయితీలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజల ప్రతీ అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతీ మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఉచిత ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఈరోజు పదిమందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని అన్నారు. సదరు గుత్తేదారులు నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే అన్నారు.

**ఆశిరెడ్డిపల్లి, రాఘవాపూర్ గ్రామాలల్లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే..**

టేకుమట్ల మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకులు, కాంగ్రెస్ నేతలు, గ్రామస్తులు స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాఘవాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేంకటేశ్వరస్వామి, లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. వచ్చే బ్రహ్మోత్సవాల నాటికి రాఘవాపూర్ గ్రామంలోని పల్లె ప్రకృతి వనం నుండి లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం వరకు రోడ్డు నిర్మాణం చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి..



**చట్టం శామీర్‌పేట :** ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్టీసీ జేఏసీ వైస్ చైర్మన్ థామస్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆర్టీసీ జేఏసీ సమ్మె సన్నాహక భాగంలో శుక్రవారం హకీంపేట్ బస్ డిపో వద్ద డిపో జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేసి ఆర్టీసీ డ్రైవర్లతో నడిపించాలని, రెండు పీఆర్సీలు ఇవ్వాలని, పని గంటలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే యూనియన్లను పునరుద్ధరించాలన్నారు. 21 డిమాండ్లతో ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చినట్టు తెలిపారు. జేఏసీ ఎప్పుడు పిలిపిస్తే అప్పుడు ఉద్యోగులందరూ సమ్మెకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎంయూ వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్ గౌడ్, కో కన్వీనర్లు సుద్దాల సురేష్, ఎన్ఎంయూ వల్లూరి బాబు పాల్, డిపో జేఏసీ నాయకులు బాలరాజు, గోపు శ్రీనివాస్, రామచందర్, రమేష్, సుగుణ చారి, రాజేందర్, నాగరాజు, ఎండి ఇబ్రహీం, శర్ఫొద్దీన్, పద్మ, వినోద, నాగమణి, సునీత, సుజాత, తిరుపతమ్మ, మొగులమ్మ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తెలియని వ్యక్తి మృతి



**చట్టం ఘట్‌కేసర్:** గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఓ గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీ నగర్ బ్రిడ్జి వద్ద గురువారం రాత్రి జరిగింది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారి ఎన్ఎఫ్ సీ నగర్ సమీపంలోని బ్రిడ్జిపై నడుచుకుంటూ వెళుతున్న గుర్తుతెలియని వ్యక్తిని వెనుకాల నుండి వేగంగా వచ్చిన వాహనం ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. శవాన్ని పంచనామా జరిపి పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ దవాఖానకు తరలించినట్లు చెప్పారు. మృతిని వివరాలకు ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712662705 నెంబర్ సంప్రదించాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ట్రాఫిక్ చలానా ఎలా వేస్తారంటూ దూషణలు.. వ్యక్తిపై కేసు నమోదు



**చట్టం బంజారాహిల్స్:** తన బైక్‌కు ఎలా చలానా వేస్తారంటూ ట్రాఫిక్ పోలీసు విభాగం నిర్వహిస్తున్న యాప్‌లో అత్యంత తీవ్రమైన పదజాలంతో దూషించిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.వివరాల్లోకి వెళ్తే.. రామంతపూర్‌లోని సత్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఎర్ర నర్సింహులు పేరుతో ఉన్న పల్సర్ బైక్‌కు ఇటీవల రాంగ్ పార్కింగ్ పేరుతో ట్రాఫిక్ చలానా పడింది. దీంతో రాంగ్ చలానా వేశారంటూ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించే 'రిపోర్ట్ అస్' యాప్‌లో నర్సింహులు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదులో భాగంగా అత్యంత అసభ్యకరమైన భాషలో బూతులు తిట్టడంతోపాటు, తాను రాంగ్ పార్కింగ్ చేయలేదని మెసేజ్‌లో పేర్కొన్నాడు.కాగా ఈ ఫిర్యాదును పరిశీలించిన ట్రాఫిక్ హోంగార్డు మెహతాబ్ అహ్మద్ చలానా సరైనదే అని తేల్చారు. రాంగ్ పార్కింగ్‌లో బైక్ పార్క్ చేయడమే కాకుండా రిపోర్ట్ అస్ యాప్‌ను ఉపయోగించుకుని తప్పుడు ఫిర్యాదు చేయడం, బూతులతో మెసేజ్‌లు పెట్టడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగి విధులను అడ్డుకునేందుకు యత్నిస్తున్న నర్సింహులు మీద చర్యలు తీసుకోవాలని బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లోని ట్రాఫిక్ ఈ చలానా విభాగం ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం బంజారాహిల్స్ పోలీసులు నిందితుడిపై బీఎన్ఎస్ 223(ఏ), 224, 351(2),(3), 352తో పాటు ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బండిమెట్‌లో ఘనంగా హోలీ వేడుకలు.. పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని



**చట్టం మారేడ్‌పల్లి:** మోండా డివిజన్ బండిమెట్‌లో హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ హోలీ సంబురాలు జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో చిన్నపెద్ద అనే తారతమ్యం లేకుండా యువతీ, యవకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సహాలతో కేరింతలు కొట్టారు. మోండా డివిజన్ బండిమెట్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జి. నాగేందర్ (నాగులు) ఆధ్వర్యంలో జరిగిన హోలీ వేడుకల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ప్రజలందరికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ హోలీ అని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

## కానరాని కనీస వసతులు.. అసౌకర్యాలకు నిలయంగా అంగన్‌వాడీలు



**చట్టం కలెక్టరేట్:** చిన్నారులకు చిరుప్రాయంలోనే విద్యపై మక్కువ కల్పిస్తూ, వారి భవిష్యత్తుకు మూలాధారంగా ఉండాల్సిన అంగన్‌వాడీ కేంద్రాలు అసౌకర్యాలకు నిలయాలుగా మారాయి. సొంత భవనాలతో పాటు అద్దె భవనాల్లో కూడా కనీస వసతులు కానరాకపోవటంతో చిన్నారులు వచ్చేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను పంపేందుకు సంశయిస్తున్నారు. అలాగే గర్భిణీలు, బాలింతలు సైతం ఈ కేంద్రాల్లోకి వచ్చే పౌష్టికాహారం తీసుకునేందుకు ససేమిరా అంటున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దీంతో, ఎన్నో ప్రయోజనాలు చేకూర్చాల్సిన అంగన్‌వాడీ కేంద్రాలు కరీంనగర్ జిల్లాలో అనేక చోట్ల బోసిపోతూ దర్శనమిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఓవైపు అంగన్‌వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతూ ఆంగ్ల మాధ్యమంలో పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం.. మరోవైపు వసతుల కల్పనలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నది. సొంత భవనాల నిర్మాణం చేపడుతున్నామని ప్రభుత్వం పేర్కొంటున్నా, ఉన్నవాటిలో సౌకర్యాలు కల్పించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది. జిల్లాలోని అత్యధిక శాతం సెంటర్లలో మరుగుదొడ్లు లేక, తాగునీటి వసతులు కానరాక, విద్యుత్ సరఫరా సైతం లేకపోవడంతో చిన్నారులతోపాటు కేంద్రాల్లో పౌష్టికాహారం తీసుకునేందుకు వచ్చే గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో 777 సెంటర్లు ఉండగా, వీటిలో 307 మాత్రమే సొంత భవనాల్లో కొనసాగుతున్నాయి.2001 ప్రభుత్వ పాఠశాలలకు అనుబంధంగా, మరో 259 అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. వీటిలో 125 కేంద్రాలకు ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. 87 కేంద్రాల్లో తాగు నీటి సౌకర్యాలు కొరవడగా, మరో 100 సెంటర్లలో మరుగుదొడ్లు లేక ఒంటికి, రెంటికి కూడా వెళ్లేందుకు చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం ఇళ్లలోకి తీసుకెళ్లకుండా అక్కడే తినాల్సి రావడంతో, తాగునీళ్లు కూడా తమ వెంట తీసుకెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యా బోధనకు నిలయాలుగా, ప్రీ ప్రైమరీ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దుతామంటూ ప్రకటనలు చేసింది. సౌకర్యాల కల్పన కోసం అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఆరు నెలల్లోనే మహిళ, శిశు సంక్షేమ శాఖ జిల్లా యంత్రాంగం జిల్లా నుంచి పంపింది. అయితే అది మూలకు పడగా మరోసారి పంపాలని ఆదేశాలు రావటంతో తాజాగా రూ.1.35 కోట్లతో రూపొందించిన నివేదిక అనుసరించి, ప్రతిపాదనలు పంపినట్లు సంక్షేమ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈ ప్రతిపాదనలకు కూడా మోక్షం లభించేనా? లేక మరోసారి అటకెక్కేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మార్చిలోనే ఎండలు మండుతుండగా, వసతులు లేని కేంద్రాల్లోకి వస్తున్న వారి బాధలు వర్ణనాతీతంగా మారుతున్న తుత పరిస్థితుల్లో, కేంద్రాలకు సంఖ్య భారీగా తగ్గిపోయే అవకాశాలు ఉంటాయని అంగన్‌వాడీ టీచర్లు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కనీస సౌకర్యాల కల్పనకు అవసరమైన నిధులు సత్వరమే మంజూరు చేసి, పనులు ప్రారంభిస్తే తప్ప కేంద్రాల్లో తగ్గే సంఖ్యను అడ్డుకోలేమని, అంగన్‌వాడీ టీచర్లు పేర్కొంటుండటం గమనార్హం.

## విద్వేషాలను రెచ్చగొట్టిన ముఖ్యమంత్రి.. రేవంత్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు




**చట్టం కుత్బుల్లాపూర్:** తన చేతకానీ తనాన్ని కప్పిపుచ్చుకోవడానికి డైవర్షన్ రాజకీయాలు చేస్తూ చిల్లర మాటలు మాట్లాడుతూ విద్వేషాలను రెచ్చగొట్టే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల నగరంలోని రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు చేసి, రాష్ట్రాన్ని సాధించి, ప్రజలతో ఎన్నుకోబడి బంగారు రాష్ట్ర సాధనకై కృషి చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చావు కోరుతూ అనుచిత వ్యాఖ్యలు చేసి రాష్ట్ర ప్రజలు, కేసీఆర్ అభిమానుల ఆత్మాభిమానాన్ని కించపరిచేలా రెచ్చగొడుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదన్నారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలతో రాష్ట్ర ప్రజలు సంయమనాన్ని కోల్పోవద్దని, కాలమే వారికి సరైన బుద్ధి చెబుతుందని, కేసీఆర్ తెలంగాణ సమాజంతో పెట్టుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయారన్నారు. తమ స్వార్థ చిల్లర రాజకీయాల కోసం బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తమ స్వార్థం కోసం ఎదుటివారి నాశనాన్ని కోరుకునే నైజాన్ని, ముఖ్యమంత్రి మానసిక స్థితిని తెలియజేస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఎదుటివారి వినాశనాన్ని కోరుకోవడం సిగ్గుచేటని, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణ ప్రజలను, కేసీఆర్ అభిమానులను, కార్యకర్తలను తీవ్ర మనోవేదనకు గురిచేసాయని, తమ స్వార్థ రాజకీయాల కోసం చిల్లర మాటలు మాట్లాడుతూ విద్వేషాలను రెచ్చగొట్టి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


## అడవిలో అగ్ని ప్రమాదం.. 60 గొర్రె పిల్లలు మృత్యువాత

**బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..**



**చట్టం ఊట్కూర్, :** మండలంలోని ఓబులాపూర్ శివారు అడవిలో జరిగిన అగ్ని ప్రమాదంలో గొర్రె పిల్లలు మృత్యువాత పడ్డ ఘటన చోటు చేసుకుంది. బాధిత గొర్రెల కాపరుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.ఊట్కూర్ మండల కేంద్రానికి చెందిన గొర్రెల కాపరులు కురువ అయ్యలప్ప, బలరాం, జన్నప్ప, ఎర్ర కొండప్ప, తిప్పన్న తమ గొర్రెలను మండలంలోని ఓబులాపురం శివారులో శుక్రవారం మేతకు వదిలారు. ఇదే క్రమంలో 70 వరకు గొర్రె పిల్లలను వెటర్నరీ అధికారి భీమ్ రెడ్డి వ్యవసాయ పొలంలో ఇనుప కంచె పెట్టి ఉంచారు. గొర్రె పిల్లలు కుక్కల బారిన పడకుండా రక్షణగా చుట్టూ పెద్ద మొత్తంలో ముళ్లకంచెను పెట్టడంతో ప్రమాదవశాత్తు ముళ్ళకంచెకు నిప్పంటుకొని దాదాపు 60 గొర్రె పిల్లలు ఘటనాస్థలిలోనే మృత్యువాత పడినట్లు యజమానులు తెలిపారు. గొర్రె పిల్లలు మృత్యువాత పడిన ఘటనలో యజమానులకు రూ. 3 లక్షల వరకు నష్టం వాటిల్లిందని మాదాసి కురవ సంఘం జిల్లా నాయకులు గోవిందప్ప, ఆశప్ప తెలిపారు. ఈ సందర్భంగా బాధిత గొర్రెల కాపరులను పరామర్శించి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## వరకట్నపు వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్య



**చట్టం బండ్లగూడ :** వరకట్నం వేధింపులు తాళలేక ఓ మహిళ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. అత్తాపూర్ పాండురంగ నగర్‌లో నివాసముండే వీరిశెట్టికి ఒక కుమారుడు నాగేష్ శెట్టి, కుమార్తెలు సారిక, స్వప్న ఉన్నారు. పెద్ద కుమార్తె సారిక పెళ్లి అయిపోగా చిన్న కుమార్తె స్వప్నను కర్ణాటకకు చెందిన ఆమ్రేష్‌కు ఇచ్చి 2022లో వివాహం జరిపించారు. వీరికి ఒక కుమార్తె ఉంది.కాగా ఇంతా కాలం బాగానే ఉన్నా ఆమ్రేష్ స్వప్నను అదనపు కట్నం కోసం వేధించడం మొదలుపెట్టాడు. పలుమార్లు ఆమ్రేష్‌కు స్వప్న తల్లిదండ్రులు, బంధువులు నచ్చజెప్పిన వినకుండా ఆమెను వేధిస్తున్నాడు. ఈ వేధింపులు తాళలేక స్వప్న ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఇది గమనించిన ఆమ్రేష్ వెంటనే వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వెంటనే వీరిశెట్టి, నాగేష్ శెట్టిలు అక్కడికి చేరుకోని పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. స్వప్న అన్న నాగేష్ శెట్టి ఇచ్చిన ఫిర్యాదు వరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సహభావన టౌన్‌షిప్‌లో ఘనంగా హోలీ సంబురాలు.. వీడియో



**చట్టం నాగోల్** బండ్లగూడ పరిధిలోని సహభావన టౌన్‌షిప్ బీ బ్లాక్‌లో హోలీ సంబురాలు ఫుల్ జోష్‌తో జరిగాయి. బీ బ్లాక్‌లోని మహిళలు, పిల్లలు హోలీ విషెస్ చెప్పుకుంటూ.. సంబురాల్లో మునిగి తేలారు. పిల్లలు, పెద్దలు అంతా కలిసి ఆనందోత్సాహాలతో రంగుల పండుగ చేసుకున్నారు. బీ బ్లాక్‌కు చెందిన మహిళలు, పురుషులు, చిన్నారులు ఒకరికొకరు రంగులు చల్లుకుని ఎంజాయ్ చేశారు. డీజే పాటలు పెట్టుకుని నృత్యాలు చేశారు.

## ఉపాధి కూలీలకు కనీస వసతులు కరువు..



**చట్టం కందుకూరు:** పని జరిగే ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండుటెండలకు పనులు చేయలేక తల్లడిల్లిపోతున్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో సేద తీర్చడానికి టెంట్లు, తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలి. కానీ వీటన్నింటిని ఏర్పాటు చేయడం లేదని, అసలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కూలీలు చస్తే చావని కానీ, తమకు ఎందుకులే అన్నట్లుగా అధికారులు మొండిగా వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. కనీసం తాగు నీటి సౌకర్యం కల్పించడం లేదన్నారు. తాగునీళ్లను కూడా ఇంటి వద్ద నుంచే తెచ్చుకుంటున్నామని కూలీలు వాపోయారు.వేసవి ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు ఎక్కువ ఉండడంతో ఎక్కడ వడదెబ్బ తగులుతుందోనని భయం కూలీలను వెంటాడుతుంది. గతంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కూలీల సేద తీర్చడానికి టెంట్లను ఏర్పాటు చేసింది. వీటిని ప్రభుత్వం నిలిపి వేసింది. మెడికల్ కిట్లను పంపిణీ సైతం నిలిపి వేసింది. కిట్లలో దూది, అయోడిన్, బ్యాండేజ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండేవి. ప్రస్తుతం వాటన్నిటిని నిలిపివేయడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ఎండగడుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో 'గోటి తలంబ్రాల సేవ'



**చట్టం అమీర్‌పేట :** భద్రాచలంలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవానికి భక్తులు భక్తి పూర్వకంగా సమర్పించుకునే కోటి గోటి తలంబ్రాల సేవ మోడల్ కాలనీ కమ్యూనిటీ హాల్లో భక్తిశ్రద్ధలతో జరిగింది. భద్రాచలం నుండి వచ్చిన వడ్లను భక్తులు తమ గోటితో వలిచి తలంబ్రాలుగా చేసి స్వామివారికి సమర్పిస్తారు. సనత్ నగర్‌కు చెందిన సనాతన ధర్మ బాల సంస్కరణ సమితి ఆధ్వర్యంలో భద్రాచలంలో శ్రీరాముల వారికి జరిగే కళ్యాణోత్సవానికి "గోటి తలంబ్రాలు" సిద్ధం చేసే బృహత్తర కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం మోడల్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు.ఈ కోటి కోటి తలంబ్రాల సేవకు చిన్న పెద్ద అని తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భద్రాచలం నుండి వచ్చిన వడ్లను తారక నామం పట్టిస్తూ గోటితో వలిచిన బియ్యాన్ని స్వామి వారి కల్యాణోత్సవానికి ఉపయోగించే తలంబ్రాలుగా వీటిని సిద్ధం చేయడం జరుగుతుందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. భక్తులే స్వామివారికి తలంబ్రాలను సిద్ధం చేసే ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావడం తమ అదృష్టంగా భావిస్తున్నట్టు సేవలో పాల్గొన్న భక్తులు తెలిపారు.

# మారుతున్న యువత తీరు





ప్రపంచదేశాలలో కంటే అతి ప్రధానంగా మన భారతదేశానికి ఉన్న గొప్ప పేరు భారత్ అత్యధికంగా యువ సంపద ఉన్న దేశం అని పిలువబడడామే!ఇతర దేశాలతో పోల్చితే మన దేశ జనాభాలో యువతీయువకుల జనాభా శాతం ఎక్కువగా ఉంది.మరీ ఇంత ప్రాధాన్యత ఉన్న యువభారత్ కు దేనినైనా సాధించడంలో అడ్డులేదాని భావించవచ్చు.మరీ అలాంటి పరిస్థితులు నేడు మన కనులముందు ఉన్నాయా?అని ఆలోచించాల్సిన అవసరం ఉంది. దేశంలోని అనేక రాష్ట్రాలలో ఎంతో మంది యువతీయువకులు ఉన్నత విద్యను పూర్తి చేసి ఉపాధి కోసం,ఉద్యోగాల కోసం కంట్లో ఒత్తులేసుకొని ఎదురు చూస్తున్నారు. పాలకులు స్పందించి ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు జారీ చేయకుండా జాప్యం చేస్తున్నారు.ఎంతో కష్టపడి,తల్లిదండ్రుల కష్టసుఖాలను ఆకలింపు చేసుకుంటూ భవిష్యత్తును ఎంతో అందంగా ఊహించుకున్నా యువత నేడు దిక్కు తోచని స్థితిలో ఆగంమవుతుంది.ఎన్నో ఆశల నడుమ కొడుకులు,కూతుళ్లు కొలువులు చేస్తారని ఆనందపడే తల్లిదండ్రులకు అది ఒక పగటికలలాగే మిగిలిపోతుంది.ఎమ్మెస్సీలు, బిఇడిలు,ఎంఈడీలు, ఫార్మసీ లు ఇలా చెప్పుకుంటూ పోతే ఉన్నతవిద్య,వృత్తి విద్య అనే ఎలాంటి తేడా లేకుండా విద్యను పూర్తి చేసిన ఎన్నో లక్షల మంది నిరుద్యోగ యువకులు ఉపాధిలేక దారి తప్పుతున్నారు. యువతీయువకులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి,ఊరికి,కన్నా వాళ్లకు దూరంగా ఉంటూ యూనివర్సిటీలలో,ప్రభుత్వ, ప్రవేయిట్ వసతిగృహలలో అరకొర వసతుల మధ్య కష్టపడి చదువుకున్నా నేడు ఫలితం కానరాకుండా ఉంది. ఉన్నతవిద్యను అభ్యసించిన ఆ విద్యలో సారం లేక సరియైన నైపుణ్యంతో కూడిన విద్యావిధానం లేక నానా అవస్థలు పడుతున్నా యువత కళ్లలో కన్నీటి చెలిమలు కనిపిస్తున్నాయి. పెళ్లివయస్సు దూరమైనా,అవసరాలు ఆపదాలను సృష్టిస్తున్నా కన్న వారి కలను సాధనకై బతుకుపాలిట ఆశతో బరువెక్కిన గుండెతో కొన్ని సంవత్సరాల కాలంతో పాటు పోటీ పడుతూ ప్రభుత్వ కొలువులకై సాధన చేస్తున్నారు. అయిన ఆ కొలువల జాడలేకుండా ఉంది.ప్రభుత్వ కొలువులు లేకపోయినా స్వయం ఉపాధికై కూడా దారులు కానరాకుండా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ,ప్రభుత్వయేతర పరిశ్రమలలో,వివిధ రకాల సంస్థలలో స్థానికంగా ఉన్న విద్యావంతులయిన యువతకు అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేయాలి. ఎంతో మేధస్సు,విజ్ఞానం ఉండి కూడా నిర్వీర్యాయం అవుతున్నా యువతకు చేయుతనిచ్చే పథకాలు,కార్యక్రమాలకై ఒక నిర్ధిష్టమైన కార్యచరణతో కూడిన ప్రణాళికను రూపొందించాలి.యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేసేలా చర్యలు చేపట్టాలి.స్వయం ఉపాధి అవకాశాల కల్పనకై సమగ్రమైన ఆలోచనాలు చేసి వ్యాపార వాణిజ్య పెట్టుబడులకై ప్రత్యేకమైన నిధిని ఏర్పాటు చేసి ఋణసదుపాయాలను కల్పించాలి. కాలంతో పాటు ప్రతి ఒకరి అవసరాలు పెరుగుతూనే ఉంటాయి. అవసరాలు పెరిగిన కొలది మనిషి ఆలోచనాలలో కూడా మార్పులు వస్తాయి. అదేవిధంగా ఎలాంటి ఉపాధి లేక ఆగం అవుతున్నా యువత ఆలోచనాలు దారి తప్పి జరుగుతున్నా ఎన్నో అఘాయిత్యాలు,విపరీతమైన వికృత చేష్టలు చూస్తూనే ఉన్నాం. సమాజంలో ఎదురైన అవహేళనలు,కుటుంబంలో ఎదుర్కొనే విమర్శలు,సన్నిహితులు మధ్య విభేదాలు ఇలా ఎన్నో మానసిక సంఘర్షణాల నడుమ నేటి యువత ముందుకెళ్తుందాని చెప్పవచ్చు. కుటుంబాల ఆర్థికపరిస్థితిని అదుపుచేయలేక,ఆదుకోలేక గొప్ప చదువులు,ఆలోచనలు ఉండి కూలీ పని చేసేందుకు ఆత్మగౌరవం చంపుకొలేక తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురిఅవుతూ మత్తుకు,మాదకద్రవ్యాలకు, పలు రకాల వ్యాసనాలకు బానిసలవుతూ జీవితాల పట్ల విరక్తికి,ఆత్మనూన్యత భావాలకు లోనుఅయి ఆత్మహత్యలకు,హత్యలకు, దోపిడిలకు పాల్పడుతున్నారు.గొప్ప ఆలోచనాలు ఉండి,సమాజంపై అవగహన కలిగి ఉండి కూడా సంఘవిద్రోహ శక్తులకు అవసరాలుగా మారే అవకాశాలు లేకపోలేదు.కావున వీటిన్నింటిని పరిగణనలోకి తీసుకుని పాలకులు సాధ్యమైనంత త్వరగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకై ప్రకటనలు చేయాలి.అదేవిధంగా ఉపాధి అవకాశాలకు దారి చూపాలి.దేశమైనా, రాష్ట్రంమైనా అభివృద్ధిలో ముందంజలో ఉండాలంటే యువతే కీలకం. యువత ఆలోచనాల విధానంపై సమగ్రభివృద్ధి ఆధారపడి ఉంటుంది. యువతకు తమ శక్తి సామర్థ్యాల మీద నమ్మకాన్ని,అభిమానాన్ని కలిwగించే ప్రయత్నాలు మొదలైనప్పుడే వారి జీవితాల్లో వెలుగులు చూడగల్గుతాం.

**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా**
**9848445134**

## గూడెంగుట్టలో వైభవంగా పౌర్ణమి జాతర



**చట్టం దండేపల్లి :** మండలంలోని శ్రీసత్య నారాయణస్వామి దేవాలయంలో శుక్రవారం వైభవంగా పౌర్ణమి జాతర జరిగింది. ఉదయం నుంచే గూడెంలో వేలాది మంది భక్తు లు తరలివచ్చి భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భ క్తులు ఆల య సమీపంలోని పవిత్ర గోదావరినదిలో పుణ్య స్నానాలు ఆచరించి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూ జలు చేశారు. ఆలయానికి చేరుకొని సత్యదేవుడిని దర్శించుకొని భక్తులు అభిషేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు కుటుంబసమేతంగా సత్యనారాయణ స్వామి వ్రతాలను నోముకున్నారు. వచ్చిన భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేసినట్లు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు.

## మన్యంకొండకు పల్లెగడ్డ గ్రామస్థుల పాదయాత్ర

**చట్టం మరికల్ :** మండల పరిధిలోని పల్లెగడ్డ గ్రామస్థులు భజన సంకీర్తనలు పాడుకుంటూ శుక్రవారం మన్యంకొండ దేవాలయానికి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మన్యంకొండ శ్రీవేంకటేశ్వర స్వామి, అలి వేలుమంగమ్మ కల్యాణోత్సవంలో పాల్గొనేందుకు పిల్లాపాపలు, యువతీ, యువకులు, మహిళలు, వృద్ధులు సుమారు వందమంది గ్రామస్థులం పాదయాత్ర నిర్వహిస్తామన్నారు. తెలంగాణ, ఆంధ్రలో ఉండే ప్రతీ దేవాలయంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో పాల్గొని 20 సంవత్సరా లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు వస్తున్నా మని గ్రామస్థులు పేర్కొన్నారు. అలాగే మన్యంకొండలో జరిగే స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామ న్నారు. కార్యక్రమంలో భక్తబృందం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రార్థనా మందిరాల వద్ద పోలీసు పహారా



**చట్టం నారాయణపేట :** హోలీ, రంజాన్ మాసం దృష్ట్యా శుక్రవారం జిల్లాలోని పలు ప్రార్థనా మందిరాల వద్ద పోలీసు పహారా కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు శాంతి భద్రతలను పర్యవేక్షించారు. రంజాన్ ప్రత్యేక ప్రార్థనలను దృష్టిలో ఉంచుకొని మత సామరస్యంతో మెలగాలని పోలీసులు ప్రజలకు సూచించారు. ముందస్తు బందోబస్తు నడుమ హోలీ వేడుకలు జరిగి శాంతియుత వాతావరణం కొనసాగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణోత్సవం




**చట్టం కొత్తకోట :** మండలంలోని కానాయపల్లి గ్రామ బస్టాండ్ సమీపంలోని కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వ తుల కల్యాణోత్సవం భక్తిశ్రద్ధల తో శుక్రవారం నిర్వహించారు. ప్రతీ పౌర్ణమి సందర్భంగా శి వాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఆలయంలోని కోటి లింగేశ్వరుడికి ఏకాదశ రుద్రాభి షేకం పూజలు నిర్వహించారు. అనంతరం ఆ లయ ప్రాంగణంలో శివపార్వతుల ఉత్సవ విగ్ర హాలకు కల్యాణోత్సవం, ఉమామహేశ్వర వ్ర తాలు నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భ క్తులకు ఆలయ ప్రధాన కార్యదర్శి శేఖరయ్య, వి శ్వనాథం అన్నదానం చేశారు.

## వనపర్తి జిల్లాకు 39 మంది నూతన జూనియర్ లెక్చరర్లు

**చట్టం వనపర్తి :** జిల్లాలోని 12 ప్రభుత్వ జూనియర్ కళాశాల లకు, 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు 39 మంది నూతన జూనియర్ లెక్చరర్లను ఎంపిక చేశారని డీఐఈవో అంజయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో కెమిస్ట్రీ 7, ఇం గ్లిష్ 6, బాటని 5, హిస్టరీ 5, జువాలజీ 4, ఫి జిక్స్ 3, మ్యాథ్స్ 2, తెలుగు 2, హిందీ 2, ఎక నామిక్స్ 2, కామర్స్ 1 ఉన్నాయి. వివిధ కళాశా లల్లో 25 మంది నూతన జూనియర్ లెక్చరర్లు విధుల్లో చేరారని, మిగిలిన 14 మంది మూడు రోజుల్లో విధుల్లో చేరనున్నట్లు చెప్పారు.

## నల్లగొండలో ఘనంగా శకటోత్సవం



**తిమ్మాపూర్ చట్టం :** మండలంలోని నల్లగొండ సీతారామ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానంలో శకటోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఆలయం చుట్టు ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు, కార్లు, ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లతో ప్రదక్షిణలు చేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ బండారిపల్లి లక్ష్మణ్, కార్యనిర్వహక అధికారి నాగుల అనిల్ కుమార్, కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. తిమ్మాపూర్ సీఐ స్వామి, ఎల్ఎండీ ఎస్సై వివేక్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## నరసన్న కొండకు పోటెత్తిన భక్తులు



**చట్టం కోరుకొండ :** కోరుకొండ తీర్థంగా పిలువబడే లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలు వైభవంగా ముగిసాయి. చివరి రోజైన శుక్రవారం భక్తులు పోటెత్తారు. కొండపైన, దిగువున భక్తులు స్వామిని దర్శించుకున్నారు. కొండ పాదవునా అనేక మంది భక్తులు స్వామివారి కొండ మెట్లకు పసుపురాసి బొట్టు పెట్టుకుంటూ వెళ్లారు. మరికొందరు మోకాళ్లపై కొండెక్కారు. అర్ధరాత్రి వరకు భక్తులు వచ్చారు. శుక్రవారం హోళీ సందర్భంగా సెలవు దినం కావడంతో భక్తుల సంఖ్య మరింత పెరిగింది.

**అర్ధరాత్రి వరకు అన్నదానం**

కోరుకొండ తీర్థానికి వచ్చిన భక్తులకు శుక్రవారం ఉదయం 10 నుంచి అర్ధరాత్రి వరకు మిరియాల వెంకటరెడ్డి పంతులు ధర్మసత్రంలో ఉచిత అన్నదానం చేశారు. సత్రం ఈవో గండివెంకట లక్ష్మికుమార్, వి.సూరిబాబు ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తల సహకారంతో అన్నదానం జరిపారు. కార్యక్రమంలో బీజేపీ ఇన్చార్జి నీరుకొండ వీరన్నచౌదరి, అన్నవరం దేవస్థానం డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**రంగనాథ ఆలయ పునః నిర్మాణానికి రూ.3లక్షల విరాళం**

కోరుకొండలో రంగనాథ స్వామి ఆలయ పునః నిర్మాణానికి విశ్వ హిందూ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు రూ.3 లక్షల విరాళాన్ని కటకం చలంకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును ఆలయ ప్రాంగణంలో పరాసర లక్ష్మినరసింహభట్టర్, పెదపాటి గిరిధరాచార్యులు సత్కరించారు. అంతకుముందు రామానుజ కూటమిలో ఏసీల ఏర్పాటుకు రూ.2 లక్షలు ఖర్చు చేసినట్టు లక్ష్మినరసింహభట్టర్ తెలిపారు.అనంతరం శ్రీనివాసరావు మా ట్లాడుతూ ఆలయ పునః నిర్మాణానికి రూ.1.50 కోట్లను సేకరిస్తానని చెప్పారు. కార్యక్రమంలో పలువురు శ్రీవైష్ణవ సంఘం వారు, అర్చకులు, టీడీపీ, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవం.. లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సవం



**చట్టం చిలమత్తూరు :** కనుమ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మరథోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా సాగింది. రథోత్సవాన్ని వీక్షించడానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూలవిరాట్టును రథంపై ఆశీనులను చేసేందుకు సిద్ధం చేశారు. సంప్రదాయ ప్రకారం స్వామివారిని రథం వద్దకు తీసుకెళ్లేందుకు మండల అధికార, ప్రజాప్రతినిధులను స్వాగతంతో ఆలయానికి తీసుకురావడం ఆనవాయితీ. వారిని మంగళవాయిద్యాలతో వెళ్లి ఆలయానికి తీసుకువచ్చారు. స్వామి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలతో స్వామివారిని పూలపల్లకిలో అర్చకులు తమ భుజాలపై రథం వద్దకు తీసుకువచ్చారు. రథం ముందు హోమాల అనంతరం పూల పల్లకిలో వచ్చిన స్వామివారిని రథం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. అక్కడ నుంచి స్వామిని రథంపై ఆశీనులను చేశారు. వేలాది భక్తుల గోవింద నామ స్మరణల మధ్య రథాన్ని లాగారు. స్వామిని భక్తులు దర్శించుకొని దవనం, అరటిపండును స్వామివారికి సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘనలు జరగకుండా ఎస్.ఐ మునీర్ అహమ్మద్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. టీడీపీ నాయకుడు లక్ష్మీనారాయణ యాదవ్ బృందం బలిజ సంఘం తదితర కులసంఘాల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. రథోత్సవానికి టీడీపీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హిందూపురం మున్సిపల్ చైర్మన డీఈ రమేష్, నాగరాజు, స్థానిక నాయకులు రంగారెడ్డి, నాగరాజుయాదవ్, బేకరీ గంగాధర్, సోమశేఖర్, గౌరీశంకర్, బాలాజీ, అశ్వత్థప్ప, నందీషప్ప రథోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

## శ్రీకూర్మంలో వైభవంగా డోలోత్సవం



**చట్టం గార :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీకూర్మం..భక్తజన సంద్రమైంది. శ్రీకూర్మంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న డోలోత్సవాలు శుక్రవారం వైభవంగా ముగిశాయి. శుక్రవారం పౌర్ణమి సందర్భంగా స్వామి ఉత్సవ మూర్తులను డోలో మండపంలో అర్చకులు వేంచేపు చేశారు. భక్తులు అక్కడే స్వామిని దర్శించుకున్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు విజయనగరం పూసపాటి గజపతులు గోత్రనామాలతో ప్రధాన అర్చకులు సీతారామ నరసింహాచార్యులు, అర్చకులు పూజలు చేశారు. దేవదాయశాఖ సహాయ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్, ఈవో గురునాథరావు స్వామిని దర్శించుకున్నారు. అలాగే భక్తులు ఎల్.మత్స్యలేశంలో పవిత్ర సముద్ర స్నానాలు చేశారు. సీఐలు పైడపు నాయుడు, బి.ప్రసాదరావు (మెరైన్), ఎస్ఐలు ఆర్.జనార్ధనరావు, టి.రామారావుతోపాటు సుమారు వందమంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు.

## శ్రీకూర్మ క్షేత్రం అభివృద్ధికి కృషి



**చట్టం గార :** ప్రసిద్ధి చెందిన శ్రీకూర్మ క్షేత్రం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శుక్రవారం రాత్రి వారు శ్రీకూర్మనాథుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితులు వారికి ఆశీర్వచనాలు అందజేసారు. స్వామి వారి చిత్రపటాన్ని ఆలయ ఈవో గురునాథరావు, ప్రధానార్చకులు సీతారామ నరసింహాచార్యులు అందజేశారు. అనంతరం కేంద్రమంత్రి, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ క్షేత్రాన్ని అభివృద్ధి చేసి, విదేశీ పర్యాటకులు ఇక్కడకు వచ్చేలా తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**కేంద్ర మంత్రికి సత్కారం**

కంచిలి మండలం అంపురం నుంచి ఘాటి ముకుందపురం వరకు గల 11 కి.మీ. రహదారి నిర్మాణానికి రూ. 23కోట్లు మంజూరుకు కృషి చేసిన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడుకు కంచిలి మండల టీడీపీ సీనియర్ నాయకులు బుడ్డెపు కామేష్రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ శుక్రవారం శాలువతో సత్కరించారు. ఈ రహదారి నిర్మాణంతో 15 పంచాయతీల ప్రజల ఇబ్బందులు తొలుగుతాయని తెలిపారు.

## బీఆర్ఎస్ నాయకుల నిరసన



**చట్టం గర్మిళ్ల :** అసెంబ్లీ నుంచి మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్రెడ్డిని సస్పెండ్ చే యడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో నిరసన కార్య క్ర మం చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను నొక్కే ప్రయత్నం రేవంత్రెడ్డి ప్రభుత్వం చేస్తుందని, దీన్ని ప్రజలందరు గమనిస్తున్నానన్నారు. ఈ కార్యక్ర మంలో పట్టణాధ్యక్షుడు గాదె సత్యం, నాయకులు గో గుల రవీందర్, ఎర్రం తిరుపతి, పడాల రవీందర్, శం కర్, గట్టయ్య, రుపతి, రవీందర్, ప్రశాంత్, భాను చందర్, అమృత్రాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూట్ కార్మికులకు ఉపాధి కల్పించండి



**చట్టం నెల్లిమర్ల :** నెల్లిమర్ల జూట్ మిల్లులో ఉత్పత్తిని ప్రారంభించి కార్మికులకు ఉపాధి కల్పించాలని మిల్లుకు చెందిన వర్కర్స్ యూనియన్ నాయకుడు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. శుక్రవా రం ఆయన స్థానిక మొయిద జంక్షన్, జరజాపు పేట గ్రామాల్లో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లు నిర్వహణ పేరిట యాజమన్యాం కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జాయింట్ లేబర్ కమిషన్ వద్ద జూట్ యాజమాన్యం, కార్మిక సంఘాలు చర్చలో మిల్లు తిప్పడానికి యాజమాన్యం అంగీకరించిందన్నారు. ఈనెల 3 నుంచి మిల్లు నిర్వహణ పనులు ప్రారంభించి రెండు వారాలు గడుస్తున్నా మిల్లు తిప్పడం లేదన్నారు. యాజమాన్యాన్ని అడిగితే విద్యుత్ రాలేదని, విద్యుత్శాఖను అడిగితే బిల్లు బకాయిలు చెల్లించలేదని అంటున్నారన్నారు. ఈ సమస్యపై కార్మికశాఖ అధికారి, స్థానిక ఎమ్మెల్యేకు చెప్పి నా ప్రయోజనం లేదన్నారు. మిల్లు మూతబడి ఇప్పటికే 9 నెలలు కావ స్తోందన్నారు. ఈ సమావేశంలో కార్మికులు కె.పద్మనాభం, ఎస్.అప్పారావు, ఎం.కృష్ణ, బి.రామకృష్ణ, సాదుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుతడులకు నీరు అందించేందుకు ఏలూరి కృషి



**చట్టం పర్చూరు :** ఆరుతడులకు నీరందించి రైతాంగాన్ని ఆదుకునే విధంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొద్దిపాటి మరమ్మతులకు కూడా నోచుకోక అనేక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరుణంలో నియోజకవర్గంలోని ఎత్తిపోతల పథకాలను వినియోగంలోకి తీసుకు వచ్చే విధంగా ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక చొరవ చూపారు. దానిలో భాగంగా రిటైర్డ్ ఇంజనీరింగ్ అధికారులతో ఎత్తిపోతల పథకాల పరిశీలనకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పర్చూరు మండల పరిధిలోని అడుసుమల్లి ఉమాదేవి ఎత్తిపోతల పథకాన్ని నిర్వాహకులు అడ్డగడ్డ వీరబ్రహ్మం, అడ్డగడ వెంకటేశ్వర్లు నేతృత్వంలో పరిశీలించారు. పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చేయాల్సిన మరమ్మతులపై ప్రతిపాదన చేశారు. అనంతరం ఇనగల్లులోని ఎత్తిపోతల పథకాన్ని రైతులతో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముప్వా వీరయ్య, పోపూరి శ్రీనివాసరావు, అడ్డగడ శ్రీనివాసరావు, నాగరాజు, కారుమంచి శ్రీనివాసరావు, కాకాని నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## రైతులను ప్రోత్సహించేందుకే ఎడ్లబండ్ల పోటీలు



**చట్టం గోరంట్ల :** వ్యవసాయంలో పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న రైతుల్లో సంతోషాన్ని నింపేందుకే ఎడ్లబండ్ల పోటీలు నిర్వహిస్తున్నట్లు శంకర్‌లాల్ నాయక్ తెలిపారు. మండలంలోని కరావులపల్లితండా అభయాంజనేయస్వామి ఆలయ ధర్మకర్త శంకర్‌లాల్‌నాయక్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతియేటా శ్రీరామనవమి పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆలయం వద్ద ఎడ్లబండ్ల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో మొదటి బహుమతి రూ.లక్ష, రెండో బహుమతి రూ.70వేలు, మూడవబహుమతి రూ.50, నాలుగో బహుమతి రూ.40వేలుగా నిర్ణయించామన్నారు. ఏప్రిల్ 5లోపు రూ.2 వేలు చెల్లించి పేర్లు మోదు చేయించుకోవాలన్నారు. ఆయనతోపాటు జడ్పీటీసీ పాలే జయరాంనాయక్, నాగేనాయక్, గంపల రమణారెడ్డి, శివారెడ్డి, రాజేష్‌నాయక్, వాసునాయక్, నారాయణస్వామి పాల్గొన్నారు

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM